01ATP20FF.qxd:01ATP20FF.qxd 21/08/22 11:13 PM Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
ఆదివారం 21 ఆగస్టు 2022 పేజీలు : 04

అనంత ఎంపిని అల్పాహారానికి ఆహ్వానించిన యడియూరప్ప, కుమారుడు

యడియూరప్ప, తన కుమారుడు బి.ఎస్.రాఘవేంద్రలతో ఎంపి తలారిరంగయ్య

అనంతపురం, ఆగస్టు 20 ప్రభాతవార్తబ్యూరో
కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ పర్యటనలో భాగంగా శనివారం కర్ణాటక రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి బిఎస్.యడియూరప్ప కుమారుడు శివమొగ్గ పార్లమెంట్ సభ్యులు బి.ఎస్.రాఘవేంద్ర ఆహ్వానం మేరకు వారి నివాసంలో ఏర్పాటు చేసిన అల్పాహారం విందుకు హాజరయ్యారు. అనంతపురం పార్లమెంట్ సభ్యులు డా.తలారి రంగయ్య కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ సభ్యులు బృందం పాల్గొన్నారు.

అర్హులందరికి సంక్షేమ పథకాలు అందించాం

ప్రజల నుండి సమస్యలు తెలుసుకుంటున్న ఎంఎల్ఏ కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి

బత్తలపల్లి, ఆగష్టు 20 ప్రభాతవార్త
రాష్ట్రంలో అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలు అందించిన ఘణత ఒక్క వైకాపా ప్రభుత్వంతోనే సాధ్యమయ్యిందని ఎంఎల్ఏ కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. శనివారం మండలంలోని వెంకటగారిపల్లి గ్రామంలో గడప, గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఏ ప్రతి వీధి లోనూ ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వం నుండి అందిన లబ్ధిని వివరించారు. అర్హతే ప్రామా ణికంగా సంక్షేమపథకాలు అందించామన్నారు. ప్రతి అర్హత కలిగిన వ్యక్తి ప్రభుత్వం నుండి పార్టీలకతీతంగా లబ్ధిపొందారన్నారు. చెప్పిన హామీలన్ని ఈ మూడేళ్లలో అమలు పరిచాము కనుకనే గడప, గడపకు ధైర్యంగా వెళుతున్నా మన్నారు. సచివాలయం, వాలంటీర్ వ్యవస్థల ఏర్పాటుతో ఇంటివద్దకే పాలన అందించగలుగు తున్నా మన్నారు. ఇంతటి సంక్షేమపథకాలు అందిస్తున్న మన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ఆదరించి ముఖ్యమంత్రిని చేసుకునే బాధ్యత మనమీదే వుందన్నారు. అనంతరం



అధికారులతో మాట్లాడుతున్న ఎంఎల్ఏ కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి

ప్రజలు ఫించన్లు, సిమెంటురోడ్లు, నీటి కుళాయిలు ఏర్పాటు చేయాలనినే సమస్య లను ఎంఎల్ఏ దృష్టికి తీసుకురాగా వాటని పరిష్కరించాలంటూ అధికారులను ఆదేశించారు. గ్రామంలో వ్యక్తిగత మరుగుదొడ్డి కావాలని అడిగితే తన పేరుమీద బిల్లు ఎపుడో మంజూరైందంటూ అధికారులు చెబుతున్నారని ఓ మహిళ ఎంఎల్ఏకు తెలపగా కార్యదర్శి, సచివాలయ సిబ్బందిపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్ విచారించాలని ఆదేశించినా మీరు విచారించలేదంటే దాని అర్థం ఏమిటని ప్రశ్నించారు. అక్ర మార్కులతో మీరు కుమ్మక్కయ్యారా, లేక నిర్లక్షదోరణితో విచారించలేదా అంటూ ఆగ్రహిం చారు. బుధవారం లోపు మండలంలోని అన్ని పంచాయితీలలో సంబంధించిన సమాచారం రావాలంటూ ఎంపిడిఓ కార్యాలయ ఏఓ శ్రీదేవిని ఆదేశించారు. అనంతరం వాలంటీర్లు, సచివాలయ సిబ్బందితో సమావేశమై ప్రజలకు ప్రభుత్వ పథకాలు మరింత చేరువయ్యేలా పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపిలు సాకే పార్వతి, గజ్జల వెంగళరెడ్డి, మార్కెట్‌యార్డ్ మాజీ చైర్మన్ గోళ్లపల్లి రామమక్రిష్ణారెడ్డి, వైకాపా జిల్లా అధికార ప్రతినిధి గుర్రం శ్రీనివాసరెడ్డి, మండల కన్వీనర్ బగ్గిరి బయపరెడ్డి, తహశీల్దార్ యుగేశ్వరీదేవి, ఏఓ ఓబిరెడ్డి, హౌసింగ్ ఏఈ బాలాజి, ఏపిఓ ఆదెప్ప, ఏపిఎం సుదర్శనరాజు, పిఆర్ ఏఈ రమణయ్య, తదితరులు పాల్గొన్నారు.

విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరించే అధికారులపై చర్యలు తప్పవు

- జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి

మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి

అనంతపురం, ఆగస్టు 20 ప్రభాతవార్త బ్యూరో
విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరించే అధికారులపై చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి పేర్కొన్నారు. శనివారం ఉదయం స్థానిక కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి గృహ నిర్మాణాలపై మండల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో గృహ నిర్మాణ శాఖ ద్వారా చేపడుతున్న గృహ నిర్మాణాలను మండలాల వారీగా త్రిపవారం లక్ష్యాలను కేటాయించడం జరుగుతుందన్నారు. కానీ సంబంధిత మండల అధికారులు నిర్ధేశించిన లక్ష్యాలను సాధించక కాకమ్మ కబుర్లుచెబుతున్నారని జిల్లాకలెక్టర్ తీవ్ర అసహనాన్ని వ్యక్తం చేశారు. నిర్దేశించిన లక్ష్యాలను సాధించకపోగా కబుర్లు చెబుతున్నారన్నారు. నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోకపోవడంపై గృహ నిర్మాణాలలో వారు అనుసరించే ప్రణాళిక లోప భూయిష్టంగా ఉందన్నారు. ప్రత్యేకించి ఎంపిడిఓలు,చ మున్సిపల్ కమిషనర్లు గృహ నిర్మాణాలపై ప్రత్యేక వ్యక్తిగత శ్రద్ధ తీసుకుని వారికి కేటాయించిన లక్ష్యాలను పూర్తి చేయాలన్నారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే అధికారులను ఉపేక్షించేది లేదన్నారు. బిలో బేస్మెంట్ స్థాయిలో ఉన్న ప్రతి లబ్దిదారున్ని బేస్మెంట్ స్థాయికి త్వరితగతిన తీసుకురావాలన్నారు. నిర్దేశించిన లక్ష్యాలను సాధజంచడంలో అలసత్వం ప్రదర్శించిన ఉరవకొండ, విడపనకళ్ మండలాల టీంకు షోకాజ్ నోటీసులు ఇవ్వాలని జిల్లా గృహ నిర్మాణ శాఖ అధికారిని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. అలాగే క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న ఇసుక, ఇతర సమస్యలను ఎప్పటికప్పుడు తన దృష్టికి తీసుకురావాలని పలు మార్లు ఆదేశించినప్పటికీ నిర్లక్ష్యంగా వ్యవహరించిన గుత్తి మున్సిపల్ కమిషనర్, హౌసింగ్ సహాయక ఇంజినీర్‌కు చార్జ్ మెమో జారీ చేయాలని, జిల్లా గృహ నిర్మాణ శాఖ అధికారిని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గృహ నిర్మాణ శాఖ అధికారి కేశవనాయుడు, జడ్పి సీఈఓ భాస్కర్‌రెడ్డి, ఇతర జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు

సంక్షేమాన్ని చేరువ చేసేందుకే సచివాలయ వ్యవస్థ

- అన్ని వర్గాలకు అర్హత ప్రామాణికంగా సంక్షేమ పథకాలు
- ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి

సంక్షేమ పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి

అనంతపురం సిటీ, ఆగస్టు 20 ప్రభాతవార్త
ప్రజలకు సంక్షేమ పథకాలను చేరువ చేయాలన్న సంకల్పంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సచివాలయ వ్యవస్థకు శ్రీకారం చుట్టారని ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి అర్బన్ నియోజకవర్గ పరిధిలోని రాజీవ్‌కాలనీలో సర్పంచు ఆశాభితో కలిసి శనివారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ఇదే సందర్భంలో స్థానికుల నుంచి సమస్యలు అడిగితెలుసుకున్నారు. ఈస ందర్భంగా ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ.. మూడేళ్ల పాలనలో అర్హత ప్రామాణికంగా అన్ని కుటుంబాలకు సంక్షేమ పథకాలు అమలు చేయడం జరిగిందన్నారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో మూడేళ్లపాలనలో ఆయా కుటుంబాలకు జరిగిన మేలును వివరించడంతోపాటు ఇంకా ఎవరైనా అర్హులు ఉండి సంక్షేమ పథకాలు అందకుంటే వారిని గుర్తించి వారికి పథకాలు అందించాలనే ఉద్దేశ్యంతో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి చేపట్టారన్నారు. దీంతోపాటు స్థానికంగా సమస్యలను గుర్తించి వాటిని తక్షణ పరిష్కారం కోసం సచివాలయానికి రూ20లక్షల నిధులను కూడా ముఖ్యమంత్రి అందిస్తున్నారని గుర్తు చేశారు. ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకం, ప్రతి ఇంటి ముంగిట అభివృద్ధి కార్యక్రమం అమలు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సుపరిపాలనను కొనాసగిస్తున్నారన్నారు. ప్రజలకు మేలు చేస్తుంటే ప్రభుత్వంపై ప్రతిపక్షాలు విషప్రచారం చేస్తున్నాయని, ప్రజలు ఎవరూ వాటిని నమ్మే పరిస్థితుల్లో లేరని ఆయన స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఇంటింటి వద్ద ఆప్యాయలు స్థానికులు కనబర్చారు. కార్యక్రమంలో నగర మేయర్ మహ్మద్ వసీం, డిప్యూటీ మేయర్ వాసంతి సాహిత్యతోపాటు స్తానిక నేతలు పాల్గొన్నారు.

వైభవంగా శ్రీలక్ష్మీనారాయణస్వామి కల్యాణోత్సవం

-హాజరైన మంత్రి, ఎమ్మెల్యే, ప్రముఖులు

మంత్రి గుమ్మనూరు జయరాంకు జ్ఞాపిక అందచేస్తున్న ఆలయ నిర్వాహకులు తలారి పరశురాముడు,కల్యాణోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం

గుంతకల్లు టౌన్, ఆగస్టు 20 ప్రభాతవార్త
మండలంలోని కసాపురం గ్రామం దోసలుడికి క్రాస్ వద్ద నూతనంగా నిర్మిస్తున్న శ్రీలక్ష్మీనారాయణస్వామి ఆలయంలో శనివారం స్వామివారి కల్యాణోత్సవం వైభవంగా జరిగింది. ఉదయం 4 గంటలకు గణపతి హోమంతో ప్రారంభమై స్వామివారి ఉత్సవ విగ్రహాలకు ప్రాణప్రతిష్ఠ చేశారు. 7 గంటలకు శ్రీహనుమాన్‌చాలీసా 108 మార్లు పారాయణం, 11 గంటలకు స్వామివారి కల్యాణోత్సవం నిర్వహించారు. ఈ కార్ యక్రమానికి రాష్ట్ర కార్మికశాఖామంత్రి గుమ్మనూరు జయరాం, ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి, టిడిపి మాజీ ఎమ్మెల్యే జితేంద్రగౌడ్, శాలివాహన ఫెడరేషన్ చైర్మన్ తుగ్గలి నాగేంద్ర, ఆత్మకూరు మండల వైసిపి నాయకులు యన్నం శ్రీలతరెడ్డి, స్థానిక నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అర్చకులు వారికి సాదరస్వాగతం పలికి తీర్థప్రసాదాలు అందచేశారు. ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు ఆలయం నిర్మాణం కోసం తమవంతు సహాయసహకార ం అందిస్తామని తెలిపినట్లు ఆలయ వ్యవస్థాపకులు తలారి పరశురాముడు తెలిపారు. హాజరైన భక్తులకు అన్నదాన వితరణ చేశారు.

ప్రజలు నిత్యావసర సరుకులు కొనడానికి భయపడుతున్నారు

- ఏపిసిసి అధ్యక్షులు డాక్టర్ సాకే శైలజానాథ్

ఆకు కూరల ధరలపై మాట్లాడుతున్న ఎపిసిసి అధ్యక్షులు డా.సాకే శైలజానాథ్



మాట్లాడుతున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

అనంతపురం, ఆగస్టు 20 ప్రభాతవార్త బ్యూరో
దేశంలో, రాష్ట్రంలో రోజరోజుకు నిత్యావసర సరుకుల ధరల పెరుగుదలను ప్రజల నుంచి తెలుసుకోవడానికి, బిజెపి – వైకాపా ప్రభుత్వాలను ప్రశ ్నించడానికి శనివారం అనంతపురం కేంద్రంలోని పాతూరు కాయగూరల మార్కెట్‌లో ఏపిసిసి అధ్యక్షులు డా.సాకే శైలజానాథ్ పర్యటించి ప్రజల కష్టాలను, చిన్న వ్యాపారస్తుల కష్టాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మీడియా వారితో ఏపిసిసి అధ్యక్షులు శైలజానాథ్ ఈ విధంగా మాట్లాడారు. ప్రజలు సరుకులు కొనడానికి భయపడుతున్నారు. రైతులుగానీ, చిన్నచిన్న వ్యాపారస్తులు కానీ ఏ మాత్రం లాభం లేని పరిస్థితి. రిలయన్స్ మార్ట్, డి-మార్ట్ ఇలాంఇ పెద్ద పెద్ద కార్పోరేట్ వారికి మాత్రమే పనికి వచ్చే విధంగా ఉందన్నారు. రైతులకు సహాయం చేయాలి, వ్యాపారస్తులకు సహాయం చేయాలి, తద్వారా ధరలను తగ్గించి ప్రజలకు అందుబాటులో ధరలో ఉండే విధంగా చేయాలి. నరేంద్రమోదీ, జగన్‌మోహన్‌రెడ్డి ఇద్దరూ కూడా సంపాదించుకోవాలి అనే దానిపైనే ముందుకెళ్తున్నారు.

రాహుల్ గాంధీ నాయకత్వంలో నిత్యవసర సరుకుల ధరలు తగ్గించడానికి మేము పోరాటం చేస్తున్నాం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బండ్ల ప్రతాప్‌రెడ్డి, రాష్ట్ర మైనార్టీ అధ్యక్షులు శాలి దాదాగాంధీ, ఎస్సీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ శంకర్, జిల్లా ఉపాధ్యక్షులు కాపు గాజుల వాసు, జిల్లాప్రధాన కార్యదర్శి కడియాల ఫకృద్దీన్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఈ క్రాప్ పంట నమోదు తప్పనిసరి

మాట్లాడుతున్నజెసి కేతన్‌గార్గ్, జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్, కార్యక్రమానికి హాజరైన వ్యవసాయ, అనుబంధ శాఖల అధికారులు

అనంతపురం, ఆగస్టు 20 ప్రభాతవార్తబ్యూరో
జిల్లాస్థాయి వ్యవసాయ సలహా మండలి సమావేశంలో ప్రతి రైతు ఈక్రాప్ పంట నమోదు తప్పనిసరిగా చేయించుకోవాలని జిల్లా జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్ తెలియజేశారు. ఈ శనివారం ఆయన కలెక్టరేట్‌లోని మినికాన్ఫరెన్స్ హాల్‌లో టి.రాజశేఖర్ అధ్యక్షతన జిల్లా స్థాయి వ్యవసాయ సలహా మండలి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో డిసిసిబి చైర్మన్, వ్యవసాయ, అనుబంధ శాఖల అధికారులు, సహాయ వ్యవసాయ సంచాలకులు, అభ్యుదయ రైతులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ముందుగా గత సమావేశంలో చర్చించిన అంశాలపై తీసుకున్నచర్యల గురించి శాఖల వారీగా వివరించడం జరిగింది. తరువాత ఎజెండా ప్రకారం సమావేశం నిర్వహించారుశీ సందర్భంగా జెసి మాట్లాడుతూ.. డివిజన్ పరిధిలో సహాయ వ్యవసాయ సంచాలకులు (రెగ్యులర్) వారు బాధ్యత తీసుకుని పంట వేసిన ప్రతి సర్వే నెంబర్‌లో ఈ-పంట నమోదు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించడమైంది. అలాగే జిల్లా వ్యయసాయ అధికారి వారి కార్లాయంలో ప్రత ఏయక సెల్ ఏర్పాటు చేసి ప్రతిరోజు ఈ-పంట నమోదు పక్కాగా నిర్వహించే విధ:గా చర్యలు తీసుకోవాలని తెలియజేశారు. ఇప్పటి నుంచి ఆర్‌బికె స్థాయి, మండల స్థాయి వ్యవసాయ సలహా మండలిలో ఉన్నటువంటి వ్యవసాయ, అనుబంధ శాఖల అధజకారులు తప్పనిసరిగా హాజరు కావాలని ఆదేశించారు. ప్రతిఆర్‌బికెలలో విత్తనాలు, పురుగులమందులు, ఎరువులు అందుబాటులో ఉండే విధంగా వ్యవసాయ, అనుబంధ శాఖలు చర్యలు తీసుకోవాలని ఆదేశించడం జరిగింది. జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ టి.రాజశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ.. రైతులసమస్యలకు స్పందించి పరిష్కరిస్తున్న మన జిల్లా కలెక్టర్, సంయుక్త కలెక్టర్‌కి ప్రత్యేక ధన్యవాదాలు తెలపడం జరిగింది. అలాగే పెండింగ్‌లో ఉన్న ఇన్పుటెన్స్, ఇన్‌పుట్ సబ్సిడి త్వరగా వచ్చే విధంగా చూడాలని కోరారు. ప్రతి ఆర్‌బికెలో ఎరువులు, పురుగుల మందులు అందుబాటులో ఉంచాలని కోరారు. జిల్లా వ్యయసాయ అధికారి బి.చంద్రనాయక్ మాట్లాడుతూ.. వ్యవసాయ శాఖ ప్రగతి నివేదికలను సభ్యులకు తెలియజేశారు. ఈపంట నమోదు కార్యక్రమం ఎన్ఐసి వారు తయారు చేసిన ఇ-కర్షక్ అప్లికేషన్ ద్వారా నిర్వహించడం జరుగుతుందన్నారు. డిసిసిబి చైర్మన్ కుమారి లిఖిత మాట్లాడుతూ.. ఆర్‌బికె, పిఎసిఎస్ అనుసంధానం చేయడం వ్యవసాయ శాఖ అధికారులు ముందుకు రావాలని కోరడమైంది. ఈ కార్యక్రమంలో సంయుక్త వ్యవసాయ సంచాలకులు చంద్రానాయక్, జిల్లా స్థాయి వ్యవసాయ, అనుబంధ స్థాయి అధికారుల, డివిజన్ నుంచి సహ్యాయ వ్యవసాయ సంచాలకులు, అభ్యుదయ రైతులు పాల్గొన్నారు.

లక్ష్మంపల్లి గ్రామ పంచాయితీలో ఈ-క్రాప్

ఈ క్రాప్ నమోదు చేస్తున్న సిబ్బంది

శెట్టూరు, ఆగస్టు 20 ప్రభాతవార్త

శెట్టూరు మండలం లక్ష్మంపల్లి గ్రామ పంచాయితీలోని రైతుల పొలాల్లో ఈ క్రాప్ బుకింగ్ నిర్వహజువారు. ఈ కార్యక్రమంలో స్థానిక వ్యవసాయ శాఖ సిబ్బంది, వాలెంటీర్లు పాల్గొని రైతులు పొలాలకు వెళ్లి క్షేత్రస్థాయిలో పరిశీలించి ఈ క్రాప్‌ని నమోదు చేయడం జరిగింది. స్థానిక రెవెన్యూ అధికారి, విహెచ్ఓ ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రైతులు తమపొలాలోల వేసినటువంటి పంటను గ్రామ సచివాలయంలో నమోదు చేయించి ఎప్పటికప్పుడు ఆ పంటలకు సంబంధించి ఈ కార్డు నమోదు చేయవలసిందిగా చెప్పారు. ఈ క్రాప్ నమోదు చేసినటు వంటి రైతులకు ప్రభుత్వం నుంచి అందే ప్రోత్సాహకాలకు అర్హులవు తారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారి రామకృష్ణ, విహెచ్ఓ మంజునాథ్, వాలెంటీర్లు పురుషోత్తం, సిద్దప్ప, రైతులు పాతన్న చెన్నకేశవులు పాల్గొన్నారు.

వందరోజుల ఉద్యోమంలో భాగంగా ఛలో విజయవాడ

శెట్టూరు, ఆగస్టు 20 ప్రభాతవార్త

మాట్లాడుతున్న ఉపాధ్యాయ సంఘాల నాయకులు

శెట్టూరు మండలం, ఏపిటిఎఫ్ చేపట్టిన వంద రోజుల ఉద్యో మంలో భాగంగా ఛలో విజయవాడ కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమానికి శెట్టూరు మండలం నుంచి అధిక సంఖ్యలో ఉపాధ్యాయులు పాల్గొని సంఘీభావం తెలిపారు. ప్రభుత్వం అను సరిస్తున్న విద్య వ్యవస్థ నిర్వీర్యం పట్ల ఉపాధ్యాయులు సమస్యల పట్ల రాజ ధానిలో నిరసన వ్యక్తం చేశారు. ప్రభుత్వ వైఖరి ఇలాగే కొనసాగితే రాబోయే రోజుల్లో తమ నిరసనను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ సంద ర్భంగా ఉపాధ్యాయులు జిల్లా ఉపాధ్యక్షులు, బి.బొమ్మయ్య, మండల ప్రధాన కార్యదర్శిలు మురళీ, శ్రీనివాసులు, ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

హెచ్ఎం, చైర్మన్లు సమన్వయంతో పనిచేయాలి

కనగానపల్లి, ఆగస్టు 20 ప్రభాతవార్త

మాట్లాడుతున్న ఎంయు అరుణమ్మ

నాడు-నేడు రెండవ విడత పను లను స్కూల్ చైర్మన్లు సమన్వయంతో పని చేయాలని మండల విద్యాశాఖ అధికారి అంజనమ్మ మాట్లాడుతూ.. మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో శనివారం ఎంపిపి భాగ్యమ్మతో కలిసి ఎంఇఓ అరుణమ్మ మాట్లాడుతూ.. నాడునేడు రెండో దశ పనులను ఇంజినీరింగ్ అసిస్టెంట్లు స్కూల్ హెచ్ఎంలు స్కూల్ చైర్మన్లు సమన్వయంతో పనిచేసే రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వ పాఠశాల రూపు రేఖలు మార్చే దశలలో మీరందరూ భాగస్వామ్యం కావాలని పనులను నాణ్యతగా చేపట్టి మంచి పేరు తెచ్చుకోవాలని అన్నారు. కార్యక్రమంలో మండల పిఆర్ ఇంజినీర్ జార్జ్ స్కూల్ హెచ్ఎంలు వలగొండ రామలింగయ్య, సువర్ణ లక్ష్మి, జి.ఆంజినేయులు, పసుపుల బాలాజీ, రాజవర్ధన్‌రెడ్డి, కృష్ణయ్య, ఎంఐఎస్ మండల కోఆర్డినేటర్ రామన్న, స్కూల్ చైర్మన్లు దివిటి సోమశేఖర్, గోసే శివయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆంజినేయస్వామికి పాత్రలు విరాళం

అగళి, ఆగస్టు 20 ప్రభాతవార్త

అగళి గ్రామానికి చెందిన టిఎన్ఎస్ఎఫ్ నాయకులు మంజునాథ్, రామాపురం ఆంజినేయస్వామికి 10వేల రూపాయల విలువైన ఆల య యజమాని శ్రీరామప్ప కు విరాళంగా అందజేశారు. ఆ పాత్రల ద్వారా స్వామికి నైవేద్యాలు, ప్రసాదాలు వండు కోవడానికి ఉపయోగ పడుతాయన్న ఉద్దేశ్యంతో ఆ పాత్రలను విరాళంగా ఇచ్చినట్లు భక్తులు మంజునాథ్ తెలిపారు. ఈ స్వామి కార్యక్రమంలో జడ్పిటిసి ఉమేష్ హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇలా స్వాములకు స్వచ్ఛంతంగా విరాళాలు ఇవ్వడం మూలంగా పలువురికి ఆదర్శంగా ఉంటారని తెలిపారు.

పాత్రలను విరాళంగా ఇస్తున్న మంజునాథ్

తప్పనిసరిగా క్రాప్ బుకింగ్ చేసుకోవాలి

అగళి, ఆగస్టు 20 ప్రభాతవార్త

క్రాప్ బుకింగ్ చేస్తున్న వ్యవసాయ అధికారులు

ప్రస్తుతం రైతులు తమతమ పొలాల్లో వివిధ పంటలను సాగు చేశారు. రాగి, మిరప, వేరుశనగ, పత్తి, మల్బరి, దానిమ్మ, పూలు తదితర పంటలను సాగు చేశారు. ప్రభుత్వం నుంచి ఇన్‌పుట్ సబ్సిడికానీ, ఇన్సురెన్స్‌కానీ, పంట రుణాలు జీరో వడ్డీ లాంటివిరైతులకు అందాలంటే తప్పనిసరిగా రైతులు సాగు చేసిన పంటలను క్రాప్ బుకింగ్ చేసుకోవాలని వ్యవసాయ ఉద్యోగి చంద్ర తెలిపారు. అగళి పరిసర ప్రాంతాల్లో రైతులకు సంబంధించిన పొలాల్లో క్రాప్ బుకింగ్ చేపట్టారు. ఈ కార్యక్రమంలో విఆర్ఓ నరసింహమూర్తి, సర్వేయర్ కార్తిక్, చంద్రశేఖర్, రైతులు పాల్గొన్నారు.

22, 23 తేదీల్లో మొహరం వేడుకలు

కనగానపల్లి, ఆగస్టు 20 ప్రభాతవార్త

ఈ నెల 22 సోమవారం తూమచెర్ల మొహరం వేడుకలు జరగనున్నాయి. 22వ తేది సోమవారం పానకాలు 23వ తేది మంగళవారం జల్లి కార్యక్రమాలు జరగున్నాయని గ్రామస్తులు తెలిపారు. మండల పరిధిలోని వేపకుంట గ్రామంలో నేడు ఆదివారం మొహరం వేడుకల్లో భాగంగా జలధి కార్యక్రమం నిర్వహించనున్నట్లు గ్రామస్తులు తెలిపారు.

ఘనంగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలు

ప్రశంసాపత్రం అందజేస్తున్న దృశ్యం

కృష్ణాష్టమి వేడుకల్లో భాగంగా అనంతపురం సాహిత్య భారతి, ఎస్.ఆర్.ఎడ్యుకేషనల్ సొసైటీల ఆధ్వర్యంలో శనివారం పలువురు చిన్నారులు, బాలకృష్ణుని వేషదారులకు ప్రశంసాపత్రాలను అందజేశారు. శ్రీ నృత్య కళా నిలయం ప్రాంగణంలో జరిగిన ఈ కార్యక్రమానికి సాహిత్య భారతి అధ్యక్షులు గుత్తా హరిసర్వోత్తమ నాయుడు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీ నృత్య కళానిలయం అధినేత సంధ్యామూర్తి, ఇందుకోసం సాహిత్య భారతి ప్రతినిధులు డాక్టర్ పతికి రమేష్ నారాయణ, గుంటి మరళీకృష్ణ, భరద్వాజ్, షేక్ రియాజుద్దీన్, చెట్ల ఈరన్న, ఎస్ఆర్ ఎడ్యుకేషనల్ సొసైటీ ప్రతినిధులు స్వప్న, దివ్య తేజ, చాందిని, మేఘన తదితరులు పాల్గొన్నారు.

కృష్ణుని వేషధారణలో చిన్నారులు

మారుమోగిన ఆంజనేయుడి నామస్మరణం

ప్రత్యేకాలంకరణలో మురడి ఆంజనేయస్వామి, స్వామివారి దర్శనంలో భక్తులు రద్ది

డి.హిరేహాళ్ ఆగస్టు 20 ప్రభాతవార్త

డి.హిరేహాళ్ మండలం మురడి గ్రామంలో భక్తుల నోట ఆంజనేయస్వామి నామస్మరణం మారుమోగింది. శనివారం శ్రావణ శనివారంను పురస్కరించుకుని భక్తులు జిల్లాలోని పలు ప్రాంతాల నుండి అధిక సంఖ్యలో తరలి వచ్చారు. ఉదయం నంచే భక్తులు స్వామివారి దర్శనం కోసం బారులు తీరారు. అర్చుకులు ఉదయం స్వామివారికి సుప్రభాతసేవ అనంతరం మూలవిరాట్ ఆంజనేయ స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించారు. స్వామివారికి ఆకుపూజ, విసేషపుష్పాలంకరణ, మహామంగళారతి గావించి భక్తులకు తీర్థ ప్రసాదాలు పంచారు. అనంతరం భక్తులు స్వామివారికి కుంకుమార్చన తదితర ప్రత్యేక పూజలు చేయించి సా స్వామివారికి మొక్కులు తీర్చుకున్నారు. జిల్లాలోని పలు ప్రాంతాల నుంచే కాకుండా సరిహద్దున ఉన్న కర్నాటక ప్రాంతం నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించిచు కున్నారు. బళ్ళారి పట్టణంకు చెందిన భక్తుడు గాదిలింగప్ప భక్తులకు అన్నసంతర్పణ గావించిరు.

ఆంజినేయస్వామికి ప్రత్యేక పూజలు

- శ్రావణమాసం నాల్గవ శనివారం పోటెత్తిన భక్తులు

బొమ్మనహాళ్, ఆగస్టు 20 ప్రభాతవార్త

ఆలయంలో కొలువైన స్వామివారు

మండల పరిధిలోని నేమకల్లు గ్రామంలో వెలిసిన పవిత్ర పుణ్యక్షేత్రమైన ఆంజినేయస్వామి ఆలయంలో శ్రావణమాసం 4వ శనివారం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు ఆలయ అర్చకులు అనిల్‌స్వామి తెలిపారు. ఉదయం స్వామివారికి వెండి కవచం, సువర్ణకిరీటం, హోమం, ఆకుల పూజ, ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి దర్శనార్థమై వచ్చిన భక్తాదులకు కాంతారావు, దీపక్‌రెడ్డి, ఇండియన్ స్టోన్ కటింగ్ యాజమాన్యం ఉచిత అన్నదానం ఏర్పాటు చేసినట్లు అన్నదాన కమిటీ చైర్మన్ రామాంజినేయులు తెలిపారు. ఆలయంకు వచ్చిన భక్తాదులకు ప్రత్యేక దర్శనం, సర్వదర్శనం, తీర్థప్రసాదాలు అందజేశారు. క్యూ పాటించేలా ఏర్పాటు చేసినట్లు ఆలయ అధికారులు తెలిపారు. ఆలయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా కణేకల్లు, బొమ్మనహాళ్ మండలాలకు చెందిన రాయదుర్గం సిఐ యుగంధర్ ఆధ్వర యంలో బందోబస్తు ఏర్పాటు చేసినట్లు ఎస్ఐ శివ తెలిపారు. ఆలయానికి వచ్చిన భక్తాదులకు వాహన పార్కింగ్, టోలీగేట్, మౌలిక సదుపాయాలు ప్రథమ చికిత్స, తాగునీరు ఏర్పాటు చేశామని గ్రామ సర్పంచు పరమేశ్వర తెలిపారు.

వైభవంగా శ్రీ లక్ష్మినరసింహుని పల్లకీ ఉత్సవం

ఉరవకొండ, ఆగస్టు 20 ప్రభాతవార్త

పెన్నహోబిళంలో శ్రీవారి పల్లకీ ఉత్సవంలో పాల్గొన్న ఆలయ ఈఓ కె.విజయ్‌కుమార్

మండల పరిధిలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పెన్నహోబిళంలో వెలసిన శ్రీ లక్ష్మినరసింహ స్వామి ఆలయంలో శ్రీ శుభకృత్‌నామ సంవత్సరం శ్రావణ శుద్ధ నవమి శనివారం సాయంత్రం శ్రీవారి పల్లకీ ఉత్సవం వైభవంగా జరిగింది. శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ నృసింహస్వామి ఉత్సవమూర్తులను ప్రత్యేకంగా అలంకరించి శోభాయమానంగా తీర్చిదిద్దిన పల్లకీలో కొలువుదీర్చిన ప్రధానాలయం చుట్టూ ప్రాకారోత్సవం నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుండి పెద్దఎత్తున తరలివచ్చిన భక్తులు కొండపైన శ్రీవారిని కొండకింద శ్రీ ఉద్భవలక్ష్మి అమ్మవార్లను దర్శించుకొని ప్రత్యేక ఆకు పూజలు నిర్వహించి మొక్కుబడులు తీర్చుకోగా ఆనవాయితీ ప్రకారం భక్తులకు ప్రసాదం పంపిణీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణ అధికారి కె.విజయ్‌కుమార్, అర్చకులు గుండుస్వామి సిబ్బంది పాల్గొన్నారు.

గ్రామ సచివాలయంను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎంపిడిఓ

సచివాలయంలో రికార్డులు పరిశీలిస్తున్న ఎంపిడిఓ దృశ్యం

బుక్కపట్నం రూరల్, ఆగస్టు 20, ప్రభాతవార్త

మండల పరిధిలోని సిద్ధరాంపురం గ్రామ సచివాలయాన్ని ఎంపిడిఓ శ్రీనివాసులు శనివారం ఆకస్మికంగా తనికీ చేశారు. రైతుభరోసా కేంద్రం, హెల్త్ క్లీనిక్, గ్రామ సచివాలయం, చెత్తతో సంపద తయారీ కేంద్రాలను ఆయన పరిశీలించి త్వరితగతిన నిర్మాణపు పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. అనంతరం గ్రామ సచివాలయంలో రికార్డులను తనిఖీ చేసి హాజరుపట్టి, మినిట్ రికార్డులను తనిఖీ చేశారు. విధులకు సకాలంలో హాజరై ప్రభుత్వం అందజేసే సంక్షేమ పథకాలను ప్రజలకు అవగాహన కల్పిస్తూ ప్రజలతో మమేకమై విధి నిర్వాహణ చేపట్టాలన్నారు. ప్రతి ఒక్కరూ యూనిఫాం తప్పనిసరిగా ధరించి విధులకు హాజరు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇఓఆర్‌డి, పంచాయతీ కార్యదర్శి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఆఫ్‌లైన్‌లో పాఠ్యపుస్తకాల కొరకు దరఖాస్తు చేసుకోండి

కొత్తచెరువు, ఆగస్టు 20, ప్రభాతవార్త

ప్రభుత్వ పాఠ్య పుస్తకాల సరఫరా కొరకు ఆన్‌లైన్‌లో డబ్బులు చెల్లించడంలో సమస్యలు ఎదుర్కొంటున్న ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు ఆఫ్‌లైన్ ద్వారా కమీషనర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్, ఆంధ్రప్రదేశ్ వారికి డిమాండ్ డ్రాఫ్ట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారి మీనాక్షమ్మ తెలిపారు. ఇంత వరకు పాఠ్యపుస్తకాలు కొనగోలు చేయనివారు సైతం వారి పాఠ్యపుస్తకాల కొరకు ఈ డిమాండ్ డ్రాఫ్ట్ తీసి దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. కావాల్సిన పుస్తకాల విలువ మేరకు డిమాండ్ డ్రాఫ్ట్‌తీసి సంబంధిత మండల విద్యాశాఖ అధికారికి అందజేసి, వారి పాఠశాలలకు అవసరమైన పాఠ్యపుస్తకాలు పొందవచ్చని ఆమె తెలియజేశారు.

3 గంటల్లో బంగారు ఆభరణాలను రికవరీ చేసిన పోలీసులు

బాధితురాలికి ఆభరణాలు అప్పగిస్తున్న పోలీసులు

గుంతకల్లు టౌన్, ఆగస్టు 20 ప్రభాతవార్త

బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేవలం మూడు గంటల్లో 13 తులాల బంగారు ఆభరణాలను ఒన్‌టౌన్ పోలీసులు రికవరీ చేశారు. శనివారం సిఐ రామసుబ్బయ్య తెలిపిన వివరాల మేరకు కడప జిల్లా రాజంపేటకు చెందిన శ్రీరామ్‌సుజాత అనే మహిళ శుక్రవారం పెళ్లి నిమిత్తం గుంతకల్లుకు వచ్చింది. తనతో పాటు మరో నలుగురు బంధువులతో కలిసి అదేరోజు రాత్రి తన సమీప బంధువుల ఇంటికి వెళ్లే క్రమంలో బ్యాగును ఆటోలో మరిచిపోయింది. దీంతో పోలీసులకు ఫిర్యాదు చేయడంతో వెంటనే స్పందించారు. బృందాలుగా ఏర్పడి సిసి కెమెరాల పుటేజి ఆధారాలతో బంగారు ఆభరణాలు రికవరీ చేసి వాటిని బాధితురాలికి అప్పగించారు. దీంతో ఆమె పోలీసులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. డిఎస్‌పి నరసింగప్ప సిఐ రామసుబ్బయ్యతో పాటు పోలీసులను అభినందించారు.

ప్రపంచ దోమల దినోత్సవం సందర్భంగా అవగాహన సదస్సు

అవగాహన కల్పిస్తున్న దృశ్యం

విడపనకల్లు, ఆగస్టు 20 ప్రభాతవార్త)

ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకుంటూ దోమల పట్ల అప్రమత్తంగా ఉండా లని ఆడ ఎనాఫిలస్ దోమ వలన మలేరియా వ్యాప్తి చెందుతుందని. పి. కొట్టాల పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యుడు డాక్టర్. హరినాథ్‌రెడ్డి పేర్కొన్నారు. దోమలు పిల్లలు పెట్టకుండా అవి కుట్టకుండా చూసుకోవడం మన చేతుల్లోనే ఉంటుందని వైద్యాధికారి అన్నారు. ప్రపంచ దోమల దినోత్సవం పురస్కరిం చుకుని శనివారం పి. కొట్టాలపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటు చేసిన దోమల నివారణ సదస్సు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. దోమల వల్ల కలిగే వ్యాధులు, మలేరియా, డెంగు,చికెన్ గునియా, పైలేరియా, మొదడు వాపు వంటి జ్వరాల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణాధికారులు తిరుపాల్‌నాయక్, ఆరోగ్య పర్యవేక్షకుడు నాగశంకర్, స్టాఫ్ నర్సులు మునెమ్మ, అంజినమ్మ, ల్యాబ్ టెక్నిషియన్ గీత, ఫార్మసిస్ట్ కనకదుర్గ, మానస కుళ్ళాయప్ప, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అప్పుల బాధతో రైతు ఆత్మహత్య

విడపనకల్లు, ఆగస్టు 20 ప్రభాతవార్త

ఆత్మహత్య చేసుకున్న రైతు

మండలంలోని అప్పుల బాధతో రైతు ఆత్మహత్య చేసుకున్న సంఘ టన శుక్ర వారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. విడపనకల్లు గ్రామానికి చెందిన రైతు తాటప్ప గారి శ్రీరాములు (49) తనకు ఉన్న పొలంలో మిర్చి పంటను సాగు చేసే వాడు. పంట సాగు నిమిత్తం దాదాపు రూ. 15లక్షలు వరకు అప్పు చేశాడు. ఆశించిన స్థాయిలో పంట పంటల దిగుబడి రాకపోవడంతో తీవ్రంగా నష్టపోయాడు. తీవ్ర మనస్తాపానికి గురైన శ్రీరాములు అనే రైతు ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరేసుకుని ఆత్మహత్యయు పాల్ప డ్డాడు. మృతుని బంధువులు పోలీసులకు సమాచారం అందించడంతో ఘటనా స్థలాన్ని పరిశీలించి, మృతదేహాన్ని పోస్టుమార్టంకై స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుని బంధువులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు.

వైసీపీ సీనియర్ నాయకుడు మృతి

విడపనకల్లు, ఆగస్టు 20 ప్రభాతవార్త

మండలంలోని పాల్తూరు గ్రామం నందు వైసీపీ సీనియర్ నాయకుడు వీరపణ్ణ గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ శనివారం ఆయన మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్సీ శివరామిరెడ్డి తనయుడు యువనేత అనంతపురం కోకో జిల్లా ప్రెసిడెంట్ వై. భీమరెడ్డి పాల్గొన్నారు. భీమరెడ్డి పాల్తూరు గ్రామం చేరుకుని ఆయన భౌతిక కాయానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. వారు మాట్లాడుతూ ఆయన మృతి పార్టీకి తీరని లోటని అనంతరం మృతుని కుటుంబానికి అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చి సానుభూతి తెలిపారు. గ్రామంలోని వైసీపీ కార్యకర్తలు పాల్తూరు మాలింగ, దివాకర్‌గౌడ్, శ్రీనివాసులు, వన్నూర్‌స్వామి, సురేష్, గంగరాజు, సంగమేశ్వర, రామన్నగౌడ్, చౌడేశ్వరయ్య అన్నారు.

నివాళులు అర్పిస్తున్న దృశ్యం

ఎన్వోసీ కోసం దీక్ష చేస్తున్న బాధితుడు

విడపనకల్లు, ఆగస్టు 20 ప్రభాతవార్త

దీక్ష చేస్తున్న బాధితుడు

మండల పరిధిలోని హావళిగి గ్రామంలో ఓ నిరుద్యోగి ఫర్టిలైజర్ షాపు ఏర్పాటు కు ఎన్ఓసి జారీ పత్రం కోసం సంవత్సరన్నత క్రితం దరఖాస్తు చేసుకున్నాడు. గ్రామ పంచాయతీ అధికారులకు ఇచ్చినట్లు ఇచ్చి వెనక్కు లాక్కున్నారని సంత్సర కాలం గడుస్తున్నా ఎన్ఓసి పత్రం తిరిగి ఇవ్వలేదని.. కొత్తగా దరఖాస్తు చేసుకుని సలహా ఇస్తున్నారని బాధితుడు గౌని నాగార్జునరెడ్డి, ఆయన సోదరుడు గౌని యుగంధర్‌రెడ్డి రెండవ రోజూ కూడా మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఎదుట తన దీక్షను కొనసాగించారు. రెండు రోజుల పాటు నిరసన దీక్ష చేస్తున్న కూడా పంచాయతీ అధికారులు స్పందించడం లేదన్నారు. ఉన్నాతాధికారులు నిర్లక్ష్యమని మీడియా ఎదుట తన ఆవేదన వ్యక్తం చేశారు.

పంచాయతీ అధికారి సురేష్ వివరణ:

హావళిగి గ్రామంలో నేను నెల రోజుల క్రతకం బాధ్యతలు స్వీకరించానని వారు గతంలో ఉన్న పంచాయతీ కార్యదర్శికి దరఖాస్తు చేసుకున్నారని ప్రస్తుతం తిరిగి మరలా దరఖాస్తు చేసుకుంటే సర్పంచ్ దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేస్తామని తెలిపారు.

విద్యా సంస్థల బంద్‌ను జయప్రదం చేయండి

ఉరవకొండ, ఆగస్టు 20 ప్రభాతవార్త

విద్యారంగ సమస్యల పరిష్కారానికిగాను వివిధ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఈనెల 23వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న విద్యా సంస్థల బంద్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి సిద్దార్థ, ఏఐఎస్ఎఫ్ పట్టణ కార్యదర్శి చిరంజీవి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు అశోక్, నిరంజన్, బన్ని, హరి పాల్గొన్నారు.

ఫోక్సో కేసు నమోదు

గుంతకల్లు టౌన్, ఆగస్టు 20 ప్రభాతవార్త

బాలికను వేధించాడన్న ఫిర్యాదు మేరకు పట్టణానికి చెందిన నాగప్ప అనే వ్యక్తిపై ఫోక్సో కేసు నమోదు చేసినట్లు ఒన్‌టౌన్ సిఐ రామసుబ్బయ్య శనివారం తెలిపారు. వివరాల మేరకు 9 సంవత్సరాల బాలిక పట్ల అసభ్యకరంగా ప్రవర్తించాడని బాలిక తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు సిఐ తెలిపారు. ముద్దాయిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సిఐ పేర్కొన్నారు.

ఆగివున్న లారీను ఢీకొన్న ఐచర్ వాహనం

-పెన్నహోబిళం పెద్ద బిడ్జీపై జరిగిన ప్రమాదంలో ఒకరు మృతి

-లారీను జల్లిపల్లి టోల్ ప్లాజావద్ద పట్టుకున్న కూడేరు పోలీసులు

మృతి చెందిన ఐచర్ వాహనం డ్రైవర్ లింగన్న ప్రమాదంలో నుజునుజ్జు అయిన ఐచర్ వాహనం

ఉరవకొండ, ఆగస్టు 20 ప్రభాతవార్త

అనంతపురం-బళ్లారి 42వ నంబర్ జాతీయ రహదారిలో ఉరవకొండ మండల పరిధిలోని పెన్నహోబిళం గ్రామంవద్దగల నూతన పెద్ద సిమెంటు బిడ్జీపై శుక్రవారం అర్ధరాత్రి దాటిన తరువాత ఆగివున్న లారీను ఐచర్ వాహనం వెనుకవైపు నుండి బలంగా ఢీకొన్న ఘటనలో ఐచర్ వాహనం డ్రైవర్ లింగన్న (23) అక్కడికక్కడే మృతి చెందగా స్పేర్ డ్రైవర్ వన్నూరుస్వామి తీవ్రంగా గాయపడ్డారు. పోలీసుల ద్వారా తెలిసిన మేరకు వివరాల్లో వెళితే...కర్నాటక రాష్ట్రం బళ్లారి జిల్లా వీరాపురం నుండి ధర్మవరానికి వినాయక విగ్రహాలను ఐచర్‌లో తరలిస్తున్న క్రమంలో పెన్నహోబిళం సిమెంటు బిడ్జీపై చీకట్లో ఇండికేషన్ లైట్లు కూడా వేయకుండా ఆపి ఉంచిన లారీను ఐచర్ బలంగా ఢీకొందని సమాచారం. దీంతో ఐచర్‌లోని డ్రైవర్ లింగన్న అక్కడికక్కడే మృతి చెందగా స్పేర్ డ్రైవర్ వన్నూరుస్వామి తీవ్రంగా గాయపడ్డాడు. ప్రమాదం జరిగిన వెంటనే లారీ అక్కడి నుండి వెళ్లిపోగా కూడేరు పోలీసులు జల్లిపల్లి టోల్ ప్లాజావద్ద లారీను పట్టుకున్నట్లు తెలుస్తోంది. కాగా ప్రమాదంలో ఐచర్ వాహనం ముందు వైపు క్యాబిన్ మొత్తం నుజునుజ్జు కావడంతోనే డ్రైవర్ మృతి చెంది మరొక తీవ్రంగా గాయపడినట్లు తెలుస్తోంది. వాహనంలోని వినాయకుల విగ్రహాలు మొత్తం ధ్వంసం అయ్యాయి. తీవ్రంగా గాయపడిన వన్నూరుస్వామిను 108 వాహనంలో అనంతపురం ప్రభుత్వాసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించినట్లు సమాచారం. రాత్రి కూడేరు పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని ఘటనపై ఆరా తీశారు. అయితే ఘటన జరిగిన ప్రదేశం ఉరవకొండ అప్‌గ్రేడ్ స్టేషన్ పరిధిలోకి వస్తుందా లేక రూరల్ సర్కిల్‌లోని కూడేరు పోలీస్ స్టేషన్ పరిధిలోకి వస్తుంద అన్న విషయమై స్పష్టత కోసం సరిహద్దును గుర్తించడానికి రెవిన్యూ సిబ్బంది కొలతలు సైతం తీసినట్లు తెలుస్తోంది.

రోడ్డు ప్రమాదంలో సచివాలయ ఉద్యోగులకు గాయాలు

గాయపడిన సచివాలయ ఉద్యోగులు రవితేజ,మెర్సిరాణి

ఉరవకొండ, ఆగస్టు 20 ప్రభాతవార్త

పట్టణ శివారు గుంతకల్లు రోడ్డులోని పెద్ద మోరీలవద్ద శనివారం ఉదయం ద్విచక్రవాహనం అదుపుతప్పడంతో జరిగిన రోడ్డు ప్రమాదంలో కణేకల్లు మండ లం తుంబిగనూరు గ్రామ సచివాలయంలో పనిచేసే ఇంజనీరింగ్ అసిస్టెంట్ రవితేజ, వెల్ఫేర్ అసిస్టెంట్ మెర్సీరాణి గాయపడ్డారు. ఉద్యోగ రిత్య ఒకే సచివాల యంలో పనిచేస్తుండగా రవితేజ ద్విచక్రవాహనంలో తుంబిగనూరుకు వెళుతున్న సమయంలో ఎదురుగా వచ్చిన వాహనాన్ని తప్పించబోయ ద్విచక్రవాహనం అదుపుతప్పి ఇరువురూ కిందపడినట్లు తెలుస్తోంది. దీంతో అదే రోడ్డు గుండా కారులో వెళుతున్న కొందరు గమనించి వారిని ఉరవకొండ ప్రభుత్వాసుపత్రిలో చేర్చారు. ఇక్కడ ప్రాథమిక చికిత్స అనంతరం వైద్యుల సూచనల మేరకు జిల్లా కేంద్ర ఆసుపత్రికి తరలించారు. పోలీసులు ఘటనపై ఆరా తీస్తున్నారు.

పాత మిస్సింగ్ కేసుల పరిష్కారానికి చొరవ చూపండి

ఉరవకొండ, ఆగస్టు 20 ప్రభాతవార్త

మహిళా పోలీసులతో సమీక్ష నిర్వహిస్తున్న సీఐ వి.వారినాథ్

పట్టణ, గ్రామాల్లో ఇదివరకే నమోదైవున్న పాత మిస్సింగ్ కేసు లను పరిష్కరించ డానికి చొరవ చూపా లని ఉరవకొండ అప్ గ్రేడ్ పోలీస్ స్టేషన్ సీఐ వి.వారినాథ్ సూచించారు. పట్టణం లోని స్థానిక పోలీస్ స్టేషన్‌లో శనివారం ఆయన మండలంలోని సచివాలయాల మహిళా పోలీ సులతో (జీఎంఎస్‌కే) సమీక్షా సమావేశం నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళల రక్షణ తీసుకొచ్చిన దిశ యాప్‌ను మోబైళ్లలో డౌన్‌లోడ్ చేయించి యాప్‌వల్ల చేకూరే ప్రయోజనాలు, పొందే రక్షణ గూర్చి విద్యార్థినులు, గృహిణులు, ఉద్యోగినులకు అవగాహన కల్పించాలన్నారు. ఈ సందర్భంగా విధి నిర్వహణలో చేపట్టాల్సిన కార్యక్రమాలపై

03ATP20.qxd:03ATP20.qxd 21/08/22 10:54 PM Page 1

శ్రీకృష్ణదేవరాయ కళాశాలలో ఘనంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు

ఉట్టి కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్న దృశ్యాలు

ఎస్కేయూ, ఆగస్టు 20 ప్రభాతవార్త

యూనివర్సిటీ ప్రాంగణంలో శ్రీకృష్ణ జయంతి కమిటీ మెంబర్ జైపాల్ యాదవ్, నందు,చెన్నయ్, జయంత్, నాగరాజు, ఉమేష్ యాదవ్ ఏర్పాటు చేసిన కృష్ణాష్టమి వేడుకలకు యూనివర్సిటీ అధికారులు వైస్ ఛాన్సలర్ ప్రఫె సర్ ఆమాచిరెడ్డి రామకృష్ణారెడ్డి, రిజిస్ట్రర్ప్రొఫెసర్ లక్ష్మయ్య, సత్యసాయి జిల్లా సిపిఐ పార్టీ కార్యదర్శి వేమయ్య యాదవ్, బిసి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమేష్ గౌడ్, ఇటుకల పల్లి సబ్ ఇన్స్పెక్టర్ శ్రీకాంత్ యాదవ్, యాదవ సంఘం యువత జిల్లా అధ్యక్షులు జిట్ట రామ్మోహన్ యాదవ్, ముఖ్య అతిథులుగా పాల్గొని శ్రీకృష్ణుని ఆశీస్సులు పొందారు. వైస్ చాన్స్లర్ మాట్లాడుతూ.. కళాశాలలోని అందరికీ శ్రీకృష్ణ భగవాన్ ఆశీస్సులు ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంనికి ప్రొఫెసర్ వేణుగోపాల్రావు, ప్రొ.మురళీ, ప్రసాద ఏర్పాటు చేయడం జరిగింది. అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది భారీ ఎత్తు న పాల్గొనడం జరిగింది. అలాగే సాయంత్రం వేల జరిగిన ఉట్టి కార్యక్ర మానికి విద్యార్థిని విద్యార్థులు భారీ ఎత్తున పాల్గొని ఉల్లాసంగా ఉత్సాహంగా ఈ కార్యక్రమానికి హాజరు కావడం జరిగింది. ఉట్టి కొట్టడానికి విద్యార్థులు ఎక్కువ ఆసక్తి చూపడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రొ.శ్రీనివాసులు, అధ్యాపకేతర బృందం పాల్గొన్నారు.

ఘనంగా సద్భావన దినోత్సవం వేడుకలు

- దేశ ఐక్యతను కాపాడటమే ముఖ్య ఉద్దేశ్యం

మాట్లాడుతున్న అతిథులు

అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 20 ప్రభాతవార్త

నెహ్రూ యువకేంద్రం, అనంతపురం, భారత ప్రభుత్వం ఎన్ఎస్ఎస్ యూ నిట్-2 ప్రభుత్వ కళాశాల అనంతపురం, ప్రగతి పథం యూత్ అసోషియేషన్ వాటితో సంయుక్తంగా సద్భావన దినోత్సవం, రాజీవ్ గాంధీ జన్మదిన వేడుకలు నెహ్రూ యువకేంద్రం, మీటింగ్ హాల్లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలోముఖ్య అతిథులుగా జిల్లా యువజన అధికారి సందీప్ కుమార్, రాష్ట్రపతి అవార్డు గ్రహీత బిసాటి భరత్, యూత్ సర్వీసెస్ సూపరింటెండెంట్ మూర్తి, సెంట్రల్ యూనివర్సిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ అధ్యాపకులు డాక్టర్ప్రగతి, ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ విష్ణుప్రియా, యువ సాంకేతిక నిపుణులు నప్ నందతేజ్ పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ.. రాజీవ్ గాంధీ భారత దేశంలో ఎన్నో విప్లవాత్మకమైన మార్పులు తీసుకొచ్చారని, ఆయన అతిచిన్న వయస్సులో భారత ప్రధానిగా నవోదయ విద్యాలయాలు, టెలికాం శాఖ రూపకల్పన, బిఎస్ ఎన్ఎస్ స్థాపించారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అతిథులుగా సద్భావన ప్రతిజ్ఞ తీసుకున్నారు. అందరూ రాజీవ్ గాంధీని స్ఫూర్తిగా తీసుకుని ఆయన సూచించిన దేశ ఐక్యత, అభివృద్ధి, ప్రగతికి, పురోగతికి పాటు పడాలని అతిథులు కోరారు.

ఈ నెల 26 నుంచి టెన్నిస్బాల్ క్రికెట్

టెన్నిస్బాల్ క్రికెట్ టోర్నీకి ఎంపికైన విద్యార్థులు

అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 20 ప్రభాతవార్త

ఆగస్టు 9న జరిగిన టెన్నిస్ బాల్ క్రికెట్ పోటీలకు ఎంపికైన క్రీడా కారులు జగన్మోహన్రెడ్డి, గౌతమ్ సెలెక్ట్ అయ్యారని స్టుడెంట్స్ పిఇటి రాజేష్ తెలిపారు. సెలెక్ట్ అయిన వారందరు పాఠశాల ప్రిన్సిపాల్ అనిలా విద్యార్థులను అభినందించారు. క్రీడలతో పాటు చదువు కూడా ముఖ్యమే అని తెలిపారు. ఈ నెల 26న నిర్వహించే టెన్నిస్బాల్ క్రికెట్ ఏలూరు జిల్లా చింతలపూడి మండలంలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొంటారని పిఇటి రాజేష్ తెలిపారు.

మొదటి ప్రాధాన్యత ఇచ్చి ఎమ్మెల్సీగా గెలిపించండి

ఓటును అభ్యర్థిస్తున్న ఎస్.గైబువల్లి

అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 20 ప్రభాతవార్త

రాష్ట్రంలోని వివిధ ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను వెంటనే భర్తీ చేసి సియం వైఎస్ జగన్మోహన్రెడ్డి ఇచ్చిన మాట నిలబెట్టు కోవాలని యూత్ ఎడ్యుకేషన్ ఎంప్లాయీ మెంట్ అండ్ వెల్ఫేర్ అసోషియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు, పశ్చిమ రాయలసీమ నియోజక వర్గ పట్టభద్రుతల ఎమ్మెల్సీ అభ్యర్థి ఎస్.గైబువల్లి పేర్కొన్నారు. ఈ సందర్భంగా శనివారం ఆయన పామిడి, గార్లదిన్నె, కల్లూరు, ప్రాంతాల్లోని పాఠశాలల్లో, కళాశాలలో ఉపాధ్యాయుల, అధ్యాపకులకు, ఎంఆర్ఓ, సచివాలయ ఉద్యోగులను, పలు ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయంలో ఉన్న సిబ్బంది దిని, పట్టభద్రులను కలిసి రాబోయే పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో తనను మొదటి ప్రాధాన్యత ఓటుతో అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు

ఇన్స్పైర్ అవార్డులకు నామినేషన్లు పంపండి

అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 20 ప్రభాతవార్త

ఇన్స్పైర్ మనాక్ అవార్డ్స్ నామినేషన్స్కు గాను 2022-23 సంవత్సరంలో అనంతపురం, శ్రీ సత్యసాయి జిల్లాల్లోని అన్ని యాజమాన్య పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ప్రతి పాఠశాల నుంచి నామినేషన్స్ పంపాలని, అనంతపురం జిల్లా విద్యాశాఖాధికారి కె.శామ్యూల్ తెలియజేశారు. ఇందుకు సెప్టెంబర్ 15లోపు నామినేషన్స్ పంపాలన్నారు. ఇన్స్పైర్ అవార్డ్స్ వెబ్సైట్ నుంచి అధీకృత యూజర్గా లాగిన్ అయి ఉన్నత పాఠశాలల నుంచి 5 నామినేషన్స్, ప్రాథమికోన్నత పాఠశాలల నుంచి 2 నామినేషన్స్ పంపాలని, శాస్త్ర సాంకేతిక రంగాలపై విద్యార్థులకు ఆసక్తి పెంపొందించేవిధంగా, సృజనాత్మక, నూతన, పర్యావరణ హిత ప్రాజెక్టులకు ప్రాధాన్యత ఇవ్వాలని, జిల్లా విద్యాశాఖ అధికారి తెలియజేశారు.

ఈ నెల 24న మండల సర్వసభ్య సమావేశం

- ఎంపిడిఓ నిర్మలాకుమారి

ఎంపిడిఓ నిర్మలాకుమారి

.శింగనమల, ఆగస్టు 20 ప్రభాతవార్త

మండల ప్రజాపరిషత్ సర్వసభ్య సమావేశం ఈ నెల 24వ తేది బుధవారం మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఓ నిర్మలాకుమారి పేర్కొన్నారు. శనివారం ఆమె పత్రికా ప్రకటన విడుదల చేస్తూ ఈ సర్వసభ్య సమావేశానికి మండల అధ్యక్షులు, ఉపాధ్యక్షులు జడ్పిటిసికో ఆప్షన్ మెంబర్లు, గ్రామ పంచాయితీ సర్పంచులు, ఎంపిటిసిలు, పంచాయితీ కార్యదర్శిలు, మండల వ్యాప్తంగా ఉన్న వివిధ శాఖలకు చెందిన మండల అధికారులందరూ తప్పనిసరిగా హాజరు కావాలని ఆమె పేర్కొన్నారు.

ఈ నెల 31 నుంచి వినాయక చవితి వేడుకలు నియమనిబంధనలు

అనంతపురం క్రైం, ఆగస్టు 20 ప్రభాతవార్త

జిల్లాలో ఈ నెల 31 నుంచి జరిగే వినాయక చవితి వేడుకలు పురస్కరించుకుని పాటించాల్సిన నియమ నిబంధనలు, తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలు జిల్లా ఎస్పీ పక్కీరప్ప కాగినెల్లి శనివారం ఒక ప్రకటన ద్వారా విడుదల చేశారు. వినాయక చవితి వేడుకల్లో కీలకమైన పందిళ్లు/మంటపాలు ఏర్పాటు కోసం సంబంధిత పోలీస్ స్టేషణ్లో అనుమతి తప్పనిసరి అన్నారు. గణేష్ విగ్రహప్రతిష్ట పందిళ్లు/మంటపాలు ఏర్పాటు చేసుకోవడానికి ఐదు లేదా అంతకంటే ఎక్కువ మంది సభ్యులతో కమిటీ ఏర్పడి వారి వివరాలు సంబంధిత పోలీస్స్టేషన్లో తెలియజేయాలి. పంచాయితీ/మున్సిపాలిటీ/నగరపాలక సంస్థ లేదా ప్రైవేట్ స్థలాలల్లో వినాయక విగ్రహాన్ని ఏర్పాటు చేయాలంటే సంబధిత స్థల యజమాని లేదా సంబంధిత విభాగపు అధికారుల అనుమతి తప్పనిసరి. దీంతోపాటు ఇరుగు పొరుగు వారి సమ్మతి కూడా అవసరమే అన్నారు. వీటితోపాటు మరన్ని వివరాలను పొందు పరిచి వాటిని కచ్చితంగాపాటించాలని, లేని యెడల చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

రోడ్డుప్రమాదాలు జరగకుండా ముందస్తు చర్యలు

- అనంతపురం ఇన్చార్జ్ డిఎస్పీ ఆర్ల శ్రీనివాసులు

జాతీయ రహదారిని పరిశీలిస్తున్న డిఎస్పీ ఆర్ల శ్రీనివాసులు

శింగనమల, ఆగస్టు 20 ప్రభాతవార్త

రోడ్డు ప్రమాదాలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అనంతపురం జిల్లా ఇన్చార్జ్ డిఎస్పీ ఆర్ల శ్రీనివాసులు ఆదేశించారు. శనివారం జిల్లా ఎస్పీ పక్కీరప్ప కాగినెల్లి ఆదేశాల మేరకు శింగనమల సీఐ అస్రర్బాషా, ఇతర ప్రభుత్వ విభాగాలతో కలసి గార్లదిన్నె, లోలూరుక్రాస్ సమీపంలోని జాతీయ రహదారిపై ఉన్న బ్లాక్స్పాట్స్ను పరిశీలించారు. ఆయా బ్లాక్ స్పాట్స్ వద్ద రోడ్డుప్రమాదాలు జరగకుండా ముందస్తు చర్యల్లో భాగంగా లైటింగ్స్, పెయింటింగ్స్ వేయించాలని, సైన్ బోర్డ్స్ను ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు.

ఎరువుల దుకాణాన్ని తనిఖీ చేసిన ఎడిఎ నారాయణనాయక్

రైతులతో మాట్లాడుతున్న ఎడిఎ నారాయణనాయక్

రికార్డులను పరిశీలిస్తున్న వ్యవసాయ అధికారులు

శింగనమల, ఆగస్టు 20 ప్రభాతవార్త

మండల పరిధిలోని నాయినవారి క్రాస్లోని ఆదిత్య ఎరువుల దుకాణాన్ని శనివారం గుత్తి డివిజన్ ఎడిఎ నారా యణనాయక్ తనిఖీ చేసినట్లు మండల వ్యవసాయ అధికారి చిన్నమ్మ పేర్కొన్నారు. ఈ సందర్భంగా రికార్డు లను తనిఖీ చేసి పురుగుల మందుల శాంపిల్స్ తీసుకున్నట్లు తెలిపారు. అనంతరం మండల పరిధిలోని పెరవలి, చక్రాయుపేట, పోతురాజు కాలువ గ్రామాల్లో జరుగుతున్నటువంటి పంట నమోదు ప్రక్రియను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన రైతుతో మాట్లాడుతూ.. .రైతులు ఏ పంట సాగు చేసి ఉంటే దానినే పంట నమోదు చేయించుకోవాలని ఆయన తెలిపారు. వ్యవసాయ సిబ్బంది అందరూ త్వరగా పంట నమోదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఓ చిన్నమ్మ, సిబ్బంది అమరేష్, భార్గవి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

శ్రీకృష్ణునికి పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

శింగనమల, ఆగస్టు 20 ప్రభాతవార్త

మండలకేంద్రంలోని రామస్వామి దేవాలయం వద్ద శనివారం శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు యాదవ సోదరులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీకృష్ణుని విగ్రహానికి ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అనంతరం వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. పండుగ సందర్భంగా ఉట్టికొట్టే కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. సాయంత్రం శ్రీకృష్ణుని విగ్రహం ప్రత్యక వాహనంలో గ్రామంలోని పుర వీధుల గుండా ఘనంగా ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యాప్తంగా ఉన్న యాదవ సోదరులు శ్రీకృష్ణుని భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

దోమ తెరలు వాడుదాం-వ్యాధులను నిర్మూలిద్దాం

ప్రపంచ దోమల దినోత్సవం సందర్భంగ ర్యాలీ నిర్వహిస్తున్న వైద్యసిబ్బంది

బుక్కరాయసముద్రం ఆగష్టు 20 ప్రభాతవార్త

దోమ తెరలను వాడుదాం దోమల నుండి వచ్చేవ్యాధులను నిర్మూలిదా ం మని బుక్కరా యసముద్రం మండల వైద్యాది కారి శ్రీవాణి అన్నారు.శనివారం మండల కేంద్రంలో ప్రపంచ దోమల దినోత్సవం సందర్భంగ ర్యాలీ నిర్వహించారు.అనంతరం వారు మాట్లడుతు దోమల నివారణకు ప్రతిఒక్కరు దోమతెరలు,గుడ్ నైట్, మస్కిటో కాయిల్స్, ఓడోమాస్,వేపాకు పొగ తదితర చర్యలు చేపట్టాలన్నారు. వాటితోపాటు వ్యక్తి గత పరిశుభ్రత తోపాటు పరిసరాల పరిశుభ్రత పాటించాలన్నారు.మురికి నీరు గ్రామల్లో ఎక్కడైయిన ఉన్నట్లు అయితే అక్కడ వేస్టు ఆయిలు చల్లాలి .డ్రెయి నేజులను శుభ్రంగ ఉంచుకోవాలి,వాడేసిన కొబ్బరి బొండాలను ఇండ్లకు దూరంగ పారవేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓమోహన్కుమార్, పిహెచ్ఎన్ చెన్నమ్మ, ల్యాబ్ టెక్నీషియన్ శ్రీనివాసులు,ఫార్మసిస్ట్ మహబూబ్ బాషా,ఎఎన్ఎమ్స్ పద్మావతి,నాగేం ద్రమ్మ, బొజ్జమ్మ, వరలక్ష్మి,అంజినమ్మ, ఆదిలక్ష్మి,నందిని, రాజేశ్వరి,ఆశా వర్కర్లు ప్రసన్న, సునీత, పుష్పావతి, ముత్యాలమ్మ తదితిరులు పాల్గొన్నారు.

పంటలకు ఈ-క్రాఫ్ బుకింగ్ తప్పనిసరి

- పంట పొలాలను పరిశీలించిన ఏఓ లీనా వసుంధర

.పంటను పరిశీలిస్తున్న ఏఓ లీనా వసుందర

పామిడి, ఆగస్టు 20 ప్రభాతవార్త

రైతు సాగు చేసిన ప్రతి పంటకు ఈ-క్రాఫ్ బుకింగ్ తప్పనిసరి అని మండల వ్యవసాయ అధికారిణి లీనా వసుంధర పేర్కొన్నారు. మండల పరిది లోని పాళ్యం, పాళ్యం తండా, వంకరాజుకాల్వ గ్రామాల్లో పర్యటించిన ఏఓ లీనా వసుంధర ఆయా గ్రామాల్లో రైతులు సాగు చేసిన పంటలను పరిశీలించారు. ప్రతి రైతు సాగు చేసిన పంటను ఈ పంటగా నమోదు చేసుకోవటం ద్వార ప్రభుత్వం నుండి లబ్ది పొందుతారని తెలిపారు. ప్రతి పథకానికి ఈ-క్రాఫ్ బుకింగ్ని ఆధారంగా తీసుకుంటారని అందువల్ల రైతులు పంటలకు ఈ-క్రాఫ్ బుకింగ్ చేయించుకోవాలని సూచించారు. ఇప్పటివరకూ 2580 ఎకరాలు ఈ పంట నమోదైనట్లు ఆమె వెల్లడించారు. ఈకార్యక్రమంలో ఏఈఓ శ్రీనివాసరావు, ఎంపిఈఓ రాధారాణి, విఎఎ శ్రీకాంత్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

టిసి ఉన్నత పాఠశాలలో విద్యార్థినీ పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన ఉపాద్యాయుడు

- కీచక ఉపాద్యాయుడికి దేహశుద్ధి.. పోలీస్స్టేషన్లో అప్పగింత - డిఈఓ ఆదేశాలతో సంఘటనపై ఎంఈఓ విచారణ - ఉపాద్యాయుల మద్య వర్గ విభేదాలే సంఘటనకు కారణమా..?

ఉపాద్యాయుడిని స్టేషన్కు తీసుకెళ్తున్న దృశ్యం

జరిగిన సంఘటనపై ఉపాద్యాయుల తో విచారణ చేస్తున్న ఏఈఓ జయానాయక్

పామిడి, ఆగస్టు 20 ప్రభాతవార్త

పామిడి టిసి ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు ఒక చరిత్ర ఉంది. ఇక్కడ విద్యా బుద్ధులు నేర్చుకున్న ఎంతోమంది ఉన్నత స్థాయికి ఎదిగేందుకు పాఠశా ల దోహదపడింది. అయితే ఈమద్య కాలంలో ఆ పాఠశాల వివాదాలకు కేంద్రంగా మారుతోంది. ఉపాద్యాయుల మద్య వర్గవిభేదాలు అధికమ య్యా యి. ఇక్కడ జరిగిన నాడు-నేడు పనుల్లో అక్రమాలు జరిగాయని వాటిని బహిర్గతం చేస్తామని ఓ వర్గం ఉపాద్యాయులు బహిరంగంగా వాఖ్యాని స్తుం డటం ఈతతంగం పాఠశాల ఉపాద్యాయుల వాట్సాఫ్ గ్రూపులో సైతం చర్చ జరుగుతున్నట్లు విశ్వసనీయ సమాచారం. విద్యాబుద్ధులు నేర్చిచాల్సిన ఉపాద్యాయులే విద్యార్థినీల పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తూ పోలీస్స్టేషన్కు చేరుతున్న సంఘటనలు ఇక్కడ కోకొల్లలు. పాఠశాలలోని ఉపాద్యాయుల మద్య వర్గ విభేదాలు తారాస్థాయికి చేరాయని ఫలితంగా విద్యార్థుల భవి ష్యత్తుకు ప్రమాదకరంగా మారే అవకాశాలున్నాయన్నది పలువురి వాధన. ప్రస్తుత తరుణంలో టిసి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఫిజికల్ సైన్స్ ఉపాద్యాయుడిగా విధులు నిర్వహిస్తున్న రామచంద్రుడు అదే పాఠశాలలో 9వ తరగతి విద్యన భ్యుశిస్తున్న విద్యార్థినీ పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. మూడు రోజుల క్రితం ల్యాబ్ గదిలోకి పిలిపించుకున్న ఉపాద్యాయుడు నాపట్ల అసభ్యకరంగా ప్రవర్తించాడంటూ ఏడ్చుకుంటూ బయటి కొచ్చిన విద్యార్థినీ పాఠశాల హెచ్ఎంకు ఫిర్యా దు చేసినట్లు తెలుస్తోంది. దీంతో హెచ్ఎం పాఠశాల ఉపాద్యాయులు, సిబ్బందితో విచారణ చేస్తున్న క్రమంలో పాఠశాలకు ఒకరోజు సెలవు రావటంతో జరిగిన సంఘటన డిఈఓ దృష్టికి వెళ్ళింది. ఈనేపద్యంలో శనివారం మద్యాహ్నం విద్యార్థినీ బందువులు పాఠశాలకు చేరుకుని కీచక ఉపాద్యాయుడు రామచం ద్రు డుకు దేహశుద్ధి చేసి సిఐ ఈరన్నకు సమాచారం అందించారు. వెంటనే ఏఎస్ఐ వలి పాఠశాలకు చేరుకుని ఉపాద్యాయుడు రామచంద్రను పోలీస్స్టేషన్కు తీసుకెళ్ళారు. డిఈఓ ఆదేశాలతో ఎంఈఓ జయానాయక్ పోలీస్స్టేషన్ వద్దకు చేరుకుని విద్యార్థినీ బందువులతో చర్చించిన అనంతరం పాఠశా లలో హెచ్ఎం, ఉపాద్యాయులుతో సమావేశమై జరిగిన సంఘటనపై విచార ణ జరుపటం అక్కడ ఉపాద్యాయుల మద్య వర్గవిభేదాలు బహిర్గతమై ఒకరి పై మరొకరు ఆరోపణలను సందించుకుంటూనే విద్యార్థినీ పట్ల ఉపాద్యాయుడి అసభ్యకర ప్రవర్తన ఆయన వ్యక్తిగత విషయమని చెప్పటంతో అక్కడకు చేరుకున్న పూర్వవిద్యార్థులు ఉపాద్యాయులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యాబుద్ధులు నేర్పించాల్సిన ఉపాద్యాయులే విద్యార్థినీల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించటానికి తెరలేపుతుండటం సభ్యసమాజం తలదించుకునే పరిస్థితులు దాపురిస్తున్నాయని వాపోయారు. గతంలోనూ ఇలాంటి సంఘటనలు జరిగా యని అయినా సంబందిత విద్యాశాఖ అధికారులు సంఘ టనలకు బాద్యులైన ఉపాద్యాయులపై చర్యలకు ఉపక్రమించకపోవటం కారణంగానే ప్రస్తుతం తిరిగి 9వ తరగతి విద్యార్థినీ పట్ల ఉపాద్యాయుడు అసభ్యకరంగా ప్రవర్తించాడని మరి ఇందుకు ఎవరు బాద్యులని అధికారులను ప్రశ్నిస్తున్నారు. పాఠశాలలో జరిగిన నాడు-నేడు పనుల వ్యవహారంలో ఉపాద్యాయుల మద్య వర్గ విభేదాలు అధికమై పాఠశాల నిత్యం వివాదాలకు కేంద్ర బిందువుగా మారో తుందని ఈక్రమంలో ఉపాద్యాయుల వాట్సాఫ్ గ్రూపులో జరుగు తున్న చర్చలు హాట్ టాఫిక్గా మారినట్లు సమాచారం. పాఠ శాలలో నాడు-నేడు పనుల్లో అక్రమాలు జరిగాయని వీటిని బహిర్గతం చేస్తా మని ఓ వర్గం ఉపాద్యాయులు వాఖ్యానిస్తుండటం, విద్యార్థినీ పట్ల అసభ్యకర ప్రవర్తన ఉపాద్యాయుడి వ్యక్తగత వ్యవహారం అని కొందరు ఉపాద్యాయులు మాట్లాడుతు ండటం చర్చానీయాంశంగా కాగా వారి ప్రవర్తన ఉపాద్యాయ వృతికే కలంకం తీసుకొచ్చి పాఠశాల ప్రతిష్టను దిగజార్చే విధంగా తయారైంది. అసలు పాఠశాలలో నాడు-నేడు పనుల్లో అక్రమాలు జరిగాయా.. ఉపాద్యాయుల మద్య వర్గవిభేదాలు విద్యార్థుల భవిష్యత్తుకు ప్రశ్నార్థకంగా మారనుందా.. విద్యార్థినీ పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన ఉపాద్యా యుడిపై విద్యా శాఖ చర్యలకు ఉపక్రమిస్తుందా.. లేక షరా.. మామూలే అన్న చందంగా వ్యవహరిస్తుందా.. విద్యార్థినీ బందువులు దేహశుద్ధి చేసి పోలీస్స్టేషన్లో అప్పగించిన ఉపాద్యాయుడిపై కేసు నమోదు అవుతుందా.. డిఈఓ ఆదేశాలతో పాఠశాలలో జరిగిన సంఘటనపై జరుగుతున్న ఎంఈఓ విచారణ నిష్పక్ష పాతంగా జరురగుతుందా.. లేక ఎంఈఓ విచారణపై ఉపాద్యాయ సంఘా లు ప్రభావితం చూపిస్తాయా.. అన్నది తేలాలంటే సోమవారం వరకూ వేచిచూడాల్సిందే.

ఘనంగా తేదేపా అధికార ప్రతినిధి టిడిపి సీనియర్ నేత సరిపూటి రమణ జన్మదిన వేడుకలు - ప్రభుత్వ ఆసుప్తరిలో అన్నదాన కార్యక్రమం

కేక్ కట్ చేస్తున్న టీడీపీ నేతలు

అన్నదానం చేస్తున్న దృశ్యం

అనంతపురం అర్బన్, ఆగస్టు 20 ప్రభాతవార్త

అనంతపురం తెలుగు దేశం పార్టీ అధికార ప్రతినిధి సీనియర్ నేత సరిపూటి రమణ జన్మదినం నగరంలో మిత్ర బృందం, అభిమానుల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిర్వహించారు. రమణ జన్మదిన సందర్భంగా అభిమానుల సమక్షంలో కేక్ కటింగ్ చేశారు. జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఇలాటి పుట్టిన రోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో రోగులకు, రోగుల సహాయ కులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వాణిజ్య విభాగం అధికార త్రపినిధి కాకర్ల ఆదినారాయణ, నగర బిసి అధ్యక్షుడు గోపాల్గౌడ్, నగర మైనార్టీ అధ్యక్షుడు జేఏం బాషా, జిల్లా బిసి అధికార ప్రతి గంగవరం బుజ్జి, జిల్లా తెలుగు అధికార ప్రతినిధి సిరిశాల రాంబాబు, సరిపూటి శ్రీకాంత్, టిడిపి నగర యువత అధ్యక్షుడు మారుతికుమార్గౌడ్ తదితరులు అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.

రాజీవ్ గాంధీ 78వ జయంతి వేడుకలు

- దేశంలో సాంకేతిక విప్లవ నిర్మాత రాజీవ్ గాంధీ - ఎన్ఎస్యుఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నరేష్ యనమల

కేక్ కట్ చేస్తున్న ఎన్ఎస్యుఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నరేష్ యనమల

అనంతపురం అర్బన్, ఆగస్టు 20 ప్రభాతవార్త

మాజీ ప్రధాని దివంగత రాజీవ్ గాంధీ 78వ జయంతిని పురస్కరించుకుని ఎన్ఎస్యుఐ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం వృద్ధాశ్రమంలో దాదాపు 50 మంది వృద్ధుల ఆధ్వర్యంలో కేక్ కటింగ్ చేసి, అనంతరం వారందరికీ బ్రెడ్లు, పళ్లు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎన్ఎస్యుఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నరేష్ యనమల హాజరై రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎన్ఎస్యుఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నరేష్ యనమల మాట్లాడుతూ.. రాజీవ్ ప్రధానిగా టెలీకమ్యునికేషన్స్ విప్లవంతో దేశాన్ని 21వ శతాబ్దంలోకి తీసుకెళ్లిన దార్శనికుడు రాజీవ్ గాంధీ అని, ఐటిరంగాన్ని దేశానికి పరిచయం చేసి, ఆ రంగంలో విప్లవాత్మక మార్పులు తెచ్చిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ఎన్నో సంస్కరణలు తీసుకొచ్చిన రాజీవ్ సమసమాజ స్థాపన కోసం కృషి చేశారన్నారు. రానున్న రోజుల్లో ఆయన ఆశయాల సాధనలో ఆయన కొడుకు రాహుల్ గాంధీ సారథ్యంలో దేశాన్ని మరింత ముందుకు తీసుకుపోవడానికి ఎన్ఎస్యుఐ తన వంతు పాత్ర పోషిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ యుఐ జిల్లా అధ్యక్షులు ఓబిలేసు, బిందు యాదవ్, వంశీ, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

వివాహానికి ఆర్థిక సహాయం

ఆర్థిక సహాయం అందిస్తున్న దండు శ్రీనివాసులు

శింగనమల, ఆగస్టు 20 ప్రభాతవార్త

మండల పరిదిలోని కొరివిపల్లి గ్రామానికి చెందిన అశ్వర్థమ్మ, వన్నూరప్ప కుమార్తె జయలక్ష్మి తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి దండు శ్రీనివాసులు రూ.10వేలు ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిరుపేద కుటుంబాల వివాహాలకు ఆర్థిక సహాయం అందించడం ఎంతో ఆనందంగా, సుఖ సంతోషాలతో సంతోషమని, వారి వైవాహిక జీవితం ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ నాయకులు, రైతు విభాగం పార్లమెంట్ విభాగం కార్యదర్శి నాగేశ్వర్రెడ్డి, సూర్యనారాయణ, దండు ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

సిసి రోడ్డు ఏర్పాటుకు మండల నిధులు కేటాయించాలి

చిన్నంపల్లి గ్రామ సర్పంచ్ శివ శంకర్.

సచివాలయ సమీపంలో నిలిసిన వర్షపు నీ

06ATP20.qxd:06ATP20.qxd 21/08/22 10:56 PM Page 1

ప్రజా సంక్షేమమే ప్రకాష్‌రెడ్డి అభిమతం

- జన్మభూమి కమిటీలకు పెత్తనం కట్టిన ఘనత పరిటాలకుటుంబానిదే..! - కులప్రాతిపదికన కమిటీలు వేసి కులాల గురించి మాట్లాడటం హాస్యాస్పదం - టీడీపీ నేతల తీరుపై వైసీపీ నేతలు ఘాటు విమర్శలు

అనంతపురం సిటీ, ఆగస్టు 20 ప్రభాతవార్త

ప్రజా సంక్షేమమే లక్ష్యంగా రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తిప్రకాష్‌రెడ్డికృషి చేస్తున్నారని రాప్తాడు నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, వైసీపీ నేతలు పేర్కొన్నారు. శనివారం రాప్తాడు నియోజకవర్గ వైసీపీ కార్యాలయంలో రాప్తాడు నియోజకవర్గ మార్కెట్‌యార్డు ఉపాధ్యక్షులు బాలపోతన్న మండల ఉపాధ్యక్షులు విజయ్‌కుమార్ నాయక్, ఎంపిటిసి పోతులయ్య వైసీపీ నేతలు గోపాల్‌రెడ్డి, వాసుదేవరెడ్డి, ఆత్మకూరు కొండారెడ్డిలు విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మూడేళ్ల పాలనలోనే రాప్తాడు నియోజక వర్గాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకెళ్తున్న ఘనత రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డికి దక్కుతోందన్నారు. రాప్తాడు నియోజకవర్గంలో ప్రతి ఎకరాకు సాగు నీటిని అందించాలన్న లక్ష్యంతో అనేక రిజర్వాయర్లను ఎమ్మెల్యేప్రకాష్‌రెడ్డి తీసుకొస్తున్నారన్నారు. దివంగత నేత వైఎస్ఆర్ హంద్రీనీవా ప్రాజెక్టును తీసుకొస్తే పరిటాల కుటుంబం గంగ పూజలు చేశారని, ఎద్దేవా చేశారు. ప్రజాసంక్షేమాన్ని పరిటాలకుటుంబం ఏనాడూ పట్టించుకున్న పాపన పోలేదని వారు విమర్శించారు. ప్రతి గ్రామాన్ని జన్మభూమి కమిటీలకు పట్టం కట్టి సంక్షేమ పథకాలు కావాలంటే వారి మెప్పు పొందేలా పరి పాలన సాగిం చారని విమ ర్శించా రు. అంతేకా కుండా గాలిమరల ఏర్పాటు లో లక్షలాది రూపా యలు దం డుకు న్నారన్నారు. హంద్రీ నీవా ప్రాజెక్టు అంచ నాలను పెంచి వేలకో ట్లను దోచుకు తిన్నారని వారు ఆరోపిం చారు. ప్రశాంతంగా ఉన్న గ్రామాల్లో పిచ్చి పట్టేలా వ్యవహరి స్తున్నారన్నారు. తమ అనుకల మీడియాకు టీడీపీ హయాంలో దోచి పెట్టి నేడు వారి సహ కారంతో ప్రజలకు మంచి చేస్తున్న రాప్తాడు ఎమ్మెల్యేపై బురద జల్లే కార్యక్రమానికి ప్రయ త్నిస్తు న్నారని, ఇప్పటికైనా పరిటా ల కుటుంబం దిగజారుడు రాజకీయాలు మానుకోవాలని వారు సూచించారు.

సమావేశంలో మాట్లాడుతున్న రాప్తాడు నియోజకవర్గ వైసీపీ నేతలు

ఎంపి గోరంట్ల మాధవ్‌పై సుమోటాగాకేసు నమోదు చేయండి

- మాధవ్ మీడియాఎదుట వాడుతున్న దుర్భాష జుబుక్సాకరంగా ఉంది - మాధవ్ చేసిన రెచ్చగొట్టే వ్యాఖ్యల పట్ల పోలీసులు స్పందించాలి - సీపీఐ నేతలు

అనంతపురం కలెక్టరేట్, ఆగస్టు 20 ప్రభాతవార్త

హిందూపురం ఎంపి గోరంట్ల మాధవ్ ఇటీవల మీడియా ఎదుట మాట్లాడిన మాటలు ఉచ్చరించడానికి, వ్రాయడానికి సైతం వీలు లేకుండా ఉందని మీడియా వేత్తలు, ప్రతిపక్ష పార్టీల నేతలపై రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేసిన మాధవ్ చర్యలు పోలీసులు సుమోటోగా తీసుకుని కేసు నమోదు చెయ్యాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి సభ్యుడు జగదీష్ పేర్కొన్నారు. ఈ మేరకు శనివారం ఆ పార్టీ జిల్లా కార్యదర్శి జాఫర్, సహాయ కార్యదర్శినారాయణ స్వామి, కార్యదర్శి వర్గ సభ్యుడు రాజారెడ్డితోకలిసి డిఎస్పీ ఆర్ల శ్రీనివాసులు ద్వారా జిల్లా ఎస్పీ పక్కీరప్పకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుతోపాటు మీడియా వేత్తలను ఉద్దేశించి గోరంట్ల మాధవ్ మీడియా ముందు మాట్లాడిన మాటలు పట్ల ఇప్పటికే పోలీ సులు కేసు నమోదు చేయా ల్సిందని అలా జరగకపో వడం తాము ఫిర్యాదు చ ేయాల్సి వస్తోందన్నారు. కా వున వెంటనే ఎంపి గోరం ట్ల మాదవ్‌పై కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎఐటి యుసి జిల్లా అధ్యక్షులు రాజేష్‌గౌడ్ పాల్గొన్నారు.

డిఎస్పీ ఆర్ల శ్రీనివాసులకు ఫిర్యాదు చేస్తున్న సిపిఐ నేతలు

అనంతపురం ఎస్‌బిఐ ఎటిఎం సెంటర్ క్యాష్ మిషన్‌కాల్చిన కేసులో ముగ్గురి అరెస్టు

- జిల్లా ఎస్పీ ఆదేశాలతో వివరాలు వెల్లడించిన అనంతపురం ఇన్‌చార్జ్ డిఎస్పీ ఆర్ల శ్రీనివాసులు

అనంతపురం క్రైం, ఆగస్టు 20 ప్రభాతవార్త

అనంతపురం ఎస్‌బిఐ ఎటిఎం సెంటర్ క్యాష్ మిషన్‌కాల్చిన కేసులో ముగ్గురి అరెస్టు జిల్లా ఎస్పీ ఆదేశాలతో వివరాలు వెల్లడించిన అనంతపురం ఇన్‌చార్జ్ డిఎస్పీ ఆర్ల శ్రీనివాసులు. పేర్కొన్నారు. ఈ సందర్భంగా శనివారం వారిని మీడియా ముందు ఉంచి వివరాలను వెల్లడించారు.

అరెస్టు అయిన నిందితుల వివరాలు : రాఘవేంద్ర(31) (రాణినగర్ అనంతపురం), తిమ్మయ్య (21) గౌడుకుంట గ్రామం, అమరాపురం, చంద్రప్ప (20)కెంకెర గ్రామం, అమరాపురం.

ఘటన కేసు నమోదు : ఈ నెల 13వ తేది తెల్లవారు జామున గుర్తు తెలియని కొందరు వ్యక్తులు అనంతపురం టవర్‌క్లాక్ సమీపంలో తమ శాఖకు చెందిన ఎటిఎం కేంద్రంలో క్యాష్ మిషన్‌ను కాల్చారని, దీనిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఎస్‌బిఐ ఎజిఎం మంగరాజు స్థానిక టూటౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు క్రైం నెంబర్ 193/2022 యు/సెక్షన్ 406, 420, 436 ఆర్/డబ్ల్యూ 34 ఐపిసి అండ్ 4 ఆఫ్ పిడిపిపి యాక్ట్ కింద కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించామన్నారు.

క్యాష్ లోడ్ చేయాల్సిన వ్యక్తే నమ్మక ద్రోహం చేసిన వైనం : ఎస్‌బిఐ ఎటిఎం మిషన్‌లో క్యాష్ ఫిల్ చేసే విధంగా ఎజిఎస్ కంపెనీ వారు ఒప్పందం చేసుకున్నారు. ఎజిఎస్ కంపెనీ వారు క్యాష్ లోడింగ్ పనిని సెక్యూర్‌గా వాల్యూ ఇండియా లిమిటెడడ్ వారికి అప్పగించారు. ఒప్పందంప్రకారం సెక్యూర్ వాల్యూ ఇండియా లిమిటెడ్ వారు ఎస్‌బిఐ ఎటిఎంలలో క్యాష్ ఫిల్ చేసేవారు. ఈకంపెనీలో ప్రస్తుతం అరెస్టు అయిన వారిలో మొదటి నిందితుడైన రాఘవేంద్ర క్యాష్ లోడర్‌గా పనిచేసేవాడు. ఇతను ఇటీవలే రాణి నగర్‌లో ప్లాట్లు కొనుగోలు చేసేందుకు పలువురు వద్ద అప్పులు చేశాడు. అప్పులు బ్రతీర్చడానికి వ్యూహరచన చేశాడు. పనిచేస్తున్న కంపెనీకి మోసం చేయాలని భావించాడు. ఎస్‌బిఐ ఎటిఎం మిషన్‌లో డబ్బులు ఫిల్ చేసే క్రమంలో మోసాలకు పాల్పడాలని నిశ్చయించు కున్నాడు. తన పథకాన్ని సక్సెస్ చేసుకునేందుకు ఫాస్ట్ ఫుడ్ సెంటర్‌లో పనిచేస్తున్న తిమ్మయ్య ప్రభాకర్, చంద్రప్ప, గుజ్జల గౌడలను చేరదీశాడు. పతకం ప్రకారం ఈ నెల 13 తెల్లవారు జామున ఈ ము గ్గురు సదరు ఎటిఎం కేంద్రా నికి వెళ్లారు. పథకం ప్రకారం బాటిళ్లలో వెంట తెచ్చుకున్న పెట్రోల్ క్యాష్ మషన్‌పై పోసి నిప్పు పెట్టి ఉడాయించారు. రూ.10,11, 000లను ఎస్‌బిఐ బ్యాంకుకు మోసం చేసి డబ్బులను తన అవసరాలకోసం వాడుకున్నారు.

తీవ్రంగా పరిగణింపు.. చాకచక్యంగా ఛేదింపు : అనంతపురం ఎస్‌బిఐ ఎటిఎం సెంటర్ క్యాష్ మిషన్ కాల్చిన ఘటనను జిల్లా ఎస్పీ పక్కీరప్ప కాగినెల్లి తీవ్రంగా పరిగణించారు. వెంటనే ఛేదించాలని ఆదేశించారు. అనంతపురం సబ్ డివిజన్ ఇంచార్జ్ డిఎస్పీ ఆర్ల శ్రీనివాసులు పర్యవేక్షణలో టూ టౌన్ ఇన్స్‌పెక్టర్ జి.శ్రీరాములు, ఎస్ఐ వి.రామ్‌ప్రసాద్, ఎస్ఐ జయపాలరెడ్డి, వారి సిబ్బంది బృందంగా ఏర్పడ్డారు. కేసు ఛేదింపు పనిలో నిమగ్నమై ఉండగా రాబడిన సమాచారం మ ఏరకు ఈ ముగ్గురిని అరెస్టు చేశారు.

వివరాలను వెల్లడిస్తున్న డిఎస్పీ ఆర్ల శ్రీనివాసులు

జనం మెచ్చిన సీఎం వైఎస్ జగన్

- గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే తోపుదుర్తి

గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి

చెన్నేకొత్తపల్లి, ఆగస్టు 20 ప్రభాతవార్త

జనంమెచ్చిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తిప్రకాష్‌రెడ్డి న్నారు. అన్ని వర్గాలను అక్కున చేర్చుకుని వారి సంక్షేమాభివృద్ధికి బాటలు వేస్తున్నారన్నారు. శనివారం మూడవ రోజైన చెన్నేకొత్తపల్లి మండలం న్యామద్దెల గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్ర మాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఇంటింటికీ తిరిగిన ఎమ్మెల్యే గడిచిన మూడేళ్లలో ప్రభుత్వం వల్ల కలిగిన లబ్దిని వివరించారు. ప్రతి గడపలోనూ ఎమ్మెల్యేను ప్రజలు ఆత్మీయంగా పలకరించారు.

నవరత్నాలు-పేదలందరికీ ఇళ్లపై సమీక్ష : ఎమ్మెల్యే : ముందుగా రామగిరి, చెన్నేకొత్తపల్లి మండల కేంద్రాల్లో నవరత్నాలు పేదలందరికీ ఇల్లు పథకంపై హౌసింగ్ అధికారులతో ఎమ్మెల్యే సమీక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇల్లునిర్మించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్, నర్సిరెడ్డి, ఎంపిపి శ్రీశైలం ప్రవీణ రమణ, జడ్పిటిసి మెట్టు గోవిందరెడ్డి, ఎంపిటిసిలు, ఎంపిఎపిలు, సర్పంచులు, చైర్మన్లు, సింగిల్ విండో ప్రెసిడెంట్ డోలా రామచంద్రారెడ్డి, డైరెక్టర్లు, మండల నాయకులు, సత్యనారాయణరెడ్డి, రామకృష్ణారెడ్డి, ఈడిగ రమణ, న్యామద్దెల భాస్కర్, హరినాథ్‌రెడ్డి, అంజి, కార్యకర్తలు, వాలెంటీర్లు అలాగే సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

జెఎన్‌టియులో పలువురికి స్థాన చలనం

అనంతపురం సిటీ, ఆగస్టు 20 ప్రభాతవార్త

జెఎన్‌టియులో పనిచేస్తున్న పలువురు బోధనా సిబ్బందిని బదిలీలు చేస్తూ విసి రంగ జనార్ధన్ ఆదేశాల మేరకు రిజిస్ట్రార్ శశిధర్ శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. జెఎన్‌టియు యూనివర్సిటీ కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్‌గా చంద్రమోహన్‌రెడ్డిని నియమించారు. అదే విధంగా రమణారెడ్డిని జెఎన్‌టియుఎ సిఐపి వైస్‌ఛాన్స్‌లర్‌గా నియమించారు. గంగాభవానిని జెఎన్‌టియు సిఇగా నియామకం చేపట్టారు. వైశాలి గోప్పడేని సివిల్ ఇంజినీరింగ్ హెచ్‌ఓడిగా పదోన్నతి కల్పించారు. కళ్యాణి రాధాను మెకానికల్ ఇంజినీ రింగ్ హెచ్‌ఓడిగా పదోన్నతి కల్పించారు. శైలాకుమారిని మేథమేటిక్స్ విభాగం హెచ్‌ఓడిగా పదోన్నతి పొందారు. దేవన్నను వైఎస్‌చాన్స్‌లర్ ఓఎస్ డిగా నియమించారు. వైస్ ప్రిన్సిపాల్‌గా ఉన్న దుర్గాప్రసాద్‌గా ఓటిపి ఆర్ఐ డైరెక్టర్‌గా బదిలీ చేశారు. భువన విజయనను డైరెక్టర్ ఉమెన్ ఎన్‌ఫోర్‌మెంట్ సెల్‌కు పదోన్నతిపై బదిలీ చేశారు. జీవి సుబ్బారెడ్డిని ఐక్యూ ఎటి డైరెక్టర్‌గా పదోన్నతి కల్పించారు. సురేష్ బాబును డైరెక్టర్ సాఫ్ట్‌వేర్ డెవలప్‌మెంట్ సెంటర్‌కు బది లీ చేశారు. వీరంతా ఆయా స్థానాల్లో వెంటనే బాధ్యతలు చేపట్టాలని ఉత్తర్వుల్ల ఆదేశించారు.

దేవన్న, సురేష్‌బాబు, చంద్రమోహన్‌రెడ్డి, భువన విజయ

ఉన్నత ఆదర్శాలతో సమాజం ముందుకు కదలాలి

- జాతీయ వెబినార్ ప్రత్యేక సంచిక ఆవిష్కరణలో విసి రామకృష్ణారెడ్డి

ఎస్కేయూ, ఆగస్టు 20 ప్రభాతవార్త

ఉన్నత ఆదవర్శాలతో ఆదర్శ సమాజ స్థాపనకు సమాజం ముందుకు రావాలని ఉపకులపతి ఆచార్య మాచిరెడ్డి రామకృష్ణారెడ్డి అన్నారు. శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం, సెంటర్ ఫర్ స్టడీ ఆఫ్ సోషియల్ ఎక్స్‌క్లూజన్ అండ్ ఇంక్లూజివ్ పాలసీ విభాగం ఆధ్వర యంలో ఆదర్శ సమాజ నిర్మాణంలో వ్యక్తులు, వ్యవస్థలు, సాహిత్య ప్రాధాన్యం అనే అంశంపై రెండు రోజుల జాతీయ సదస్సును నిర్వహించారు. ఆ జాతీయ సదస్సు ప్రత్యేక సంచికను శనివారం ఉపులపతి మాచిరెడ్డి రామకృష్ణారెడ్డి ఆవిష్కరించారు. సెంటర్ ద్వారా మరిన్ని సదస్సులు నిర్వహజంచాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలోరిజిస్ట్రార్ ఆచార్య యంవి.లక్ష్మయ్య, మాజీ రిజిస్ట్రార్ ఆచార్య ఏ.కృష్ణమూర్తి హాజరయ్యారు. సోషియల్ సైన్స్ విభాగాల డీన్ ఆచార్య జివి. రమణా, సెంటర్ డైరెక్టర్, పుస్తకం ఎడిటర్ ఆచార్య యం.మునినారాయణప్ప, అసిస్టెంట్ ఎడిటర్ డా.బత్తల అశోక్ కుమార్, సోషల్ వర్క్ విభాగం అకడమిక్ కన్సల్టెంట్ డా. తలారి యుగంధర్ పాల్గొన్నారు.

జాతీయ వెబినార్ ప్రత్యేక సంచికను ఆవిష్కరిస్తున్న విసి రామకృష్ణారెడ్డి

గార్లదిన్నె మండలంకు డిప్యూటీ ట్రైనీ కలెక్టర్ కేశవర్ధన్‌రెడ్డి

గార్లదిన్నె, ఆగస్టు 20 ప్రభాతవార్త

గార్లదిన్నె మండలం తహశీల్దారు కార్యాలయంలో డిప్యూటీ ట్రైనీ కలెక్టర్‌గా జి.కేశవర్ధన్‌రెడ్డిని ప్రభుత్వం ఉత్తర్వులు మేరకు 19 నుంచి సెప్టెంబర్ 9 వరకు రెవెన్యూ కార్యాలయంలో శిక్షణ అనంతరం సెప్టెంబర్ 9 నుంచి సెప్టెంబర్ 15 వరకు పంచాయితీ రాజ్ శాఖ కార్యాలయంలో క్షేత్రస్థాయి శిక్షణ నిమిత్తం గార్లదిన్నె మండలంకు నియమించడం జరిగిందని ఆయన తెలిపారు.

డిప్యూటీ ట్రైనీ కలెక్టర్ కేశవర్ధన్‌రెడ్డి

.ప్రజలకు ఇబ్బంది లేకుండా త్వరితగతిన పనులుపూర్తి చేయండి - నగర మేయర్ వసీం

42వ డివిజన్‌లో పర్యటిస్తున్న మేయర్ వసీం

అనంతపురం, ఆగస్టు 20 ప్రభాతవార్త

.ప్రజలకు ఇబ్బంది లేకుండా త్వరితగతిన పనులు పూర్తి చేయాలనినగర మేయర్ మహ్మద్ వసీం అధికారులకు సూచించారు. నగర పరిధిలోని 42వ డివిజన్ పరిధిలో శనివారం మేయర్ వసీం పర్యటించారు. ఈ సందర్భంగా డివిజన్‌లో అర్ధంతరంగా ఆగిన అభివృద్ధి పనులను స్థానికులు మేయర్ దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై స్పందించిన మేయర్ వసీం పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కాంట్రాక్టర్లకు ఫోన్‌లో సూచించగా నాలుగు రోజుల్లో పనులు ప్రారంభిస్తామని మేయర్‌కు కాంట్రాక్టర్ తెలిపారు. ఈసందర్భంగా మేయర్ వసీం మాట్లాడుతూ..పనులు ప్రారంభించడమే కాకుండా వేగంగా పనులు చేపట్టి పూర్తి చేసేలా అధికారులు బాధ్యత తీసుకోవాలని సూచించారు. అనంతరం స్థానికంగా సమావేశమైన స్వయం సహాయక సంఘాల సభ్యులతో మేయర్ కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సభ్యులు సమావేశ: అయ్యేంత వరకు భవనసముదాయం లేదని భవనాన్ని నిర్మించాలని వారు మీ దృష్టికి తీసుకెళ్లగా అనువైన స్థలాన్ని గుర్తించి తప్పకుండా భవనాన్ని నిర్మించి ఇస్తామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో కార్పోరేటర్లు రహంతుల్లా, అనిల్‌కుమార్‌రెడ్డి, కమల్‌భూషణ్ నాయకులు ఖాజా, నగర పాలక సంస్థ కార్యదర్శి సంగం శ్రీనివాసులు, శానిటరీ ఇన్స్‌పెక్టర్ పెన్నోబిలేసు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

మీ సవాల్‌ను మేము స్వీకరిస్తున్నాం.. టీడీపీ నేతలు

అనంతపురం అర్బన్, ఆగస్టు 20 ప్రభాతవార్త

అనంతపురం నగరంలోని 27వ డివిజన్‌లోని టీడీపీ కార్యాలయంలో టీడీపీ నాయకులు విలేకర్ల సమా వేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ.. హిందూపురం ఎంపి గోరంట్ల మాధవ్ మాజీ ముఖ్య మంత్రి నారా చంద్రబాబునాయుడుకి కాణిపాక వినాయకుడి దగ్గరికి ప్రమాణానికి పిలిచారని, దానిని మేము స్వీకరిస్తున్నామన్నారు. మీరు మీ మంత్రులు మీ ముఖ్యమంత్రి అందరూ సిద్ధమా, తండ్రి మరణంలో చంద్ర బాబు పాత్ర ఉందని అన్నారు ఆనాడు. బాబాయ్ హత్య కేసులో నా రాసుడు రక్ష చరిత్ర సాక్షి పేపర్‌లో రాశారు. చంద్రబాబునాయుడు హస్తము ంది అన్నారు. కోడి కత్తి కేసులో చంద్రబాబు హస్తం ఉందన్నారు. వీటి అన్నింటిపైనా సిద్దమా అరగంట అన్న అవంతి గంట అన్న అంబటి రాంబా బు. బట్టలు విప్పుకున్న వీడియో ముందు నిలబడి మీరు అన్నిటికీ సిద్ధపడి వినాయకుడు దగ్గరైన చర్చికైనా మసీదుకైనా మేము సిద్ధం. టీడీపీ బిసి సెల్ అధ్యక్షులు గోపాల్‌గౌడ్, సున్నం శ్రీనివాసులు ఎస్టీ సెల్ జనరల్ సెక్రెటరీ రామాంజి నేయులు ఎస్టీ సెల్ నగర అధ్యక్షులు మనోహర్ బిసి గంగవరం అంజి, వడ్డే మురళీ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న టీడీపీ నాయకులు

బళ్లారిలో ఘనంగా శ్రీకృష్ణ జయంతి ఆచరణ

బళ్లారి, ఆగస్టు19, ప్రభాతవార్త ; శ్రీకృష్ణ జయంతిని నగరంలో పలుచోట్ల భక్తిశ్రద్ధలతో స్థాని కులు పూజలు జరిపి తమ భక్తిని చాటుకున్నారు. స్థానిక జిల్లా గొల్లర సంఘం కార్యాలయం ఆవరణలో జరిగిన శ్రీకృష్ణ జయంతి కార్యక్రమంలో ఎమ్మెల్యే గాలి సోమశేఖర్‌రెడ్డి పాల్గొని శ్రీకృష్ణుడి చిత్రపటానికి పుష్పాంజలి సమర్పించి పూజలో పాల్గొన్నారు. అక్కడి నుంచి శ్రీకృష్ణుడి చిత్రపటం ఊరేగింపును ప్రారంభించారు. రంగురంగుల దుస్తులు ధరించిన బాలికలు, మహిళలు కోలాటం ప్రదర్శన చేస్తూ నందికోలు వాయి స్తూ గొల్ల సమాజానికి చెందిన పలువురు కళాకారులు వివిధ వేషధారణలతో ఊరేగింపుగా రాఘవ కళామందిర్‌కు చేరుకున్నారు. ఈ మేరకు జిల్లా గొల్లరసంఘం అధ్యక్షుడు టి.గాదెప్ప, ఎమ్మెల్యే గాలి సోమశేఖర్‌రెడ్డి, మేయర్ రాజేశ్వరీలకు ఈ సందర్భంలో స్వాగతం పలికారు. సంఘం కార్య దర్శి చిదానందప్పయాదవ్ తదితరులు శ్రీకృష్ణుడి చిత్రపటానికి పుష్పాంజలి సమర్పించారు. అనంతరం రాఘవ కళామందిరంలో జరిగిన కార్యక్రమంలో భగవద్గీతలో శ్రీకృష్ణుడి గీత బోధన గురించి ఎమ్మెల్యే గాలి సోమశేఖర్‌రెడ్డి ఉత్తమ సందేశాలు చెబుతూ శ్రీకృష్ణుడి ప్రాధాన్యతను వివరించారు.

పూజా కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే గాలి సోమశేఖర్‌రెడ్డి

బ్యాంకు సేవలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లండి - ఎడిసిసి బ్యాంకు చైర్మన్ లిఖిత

అనంతపురం సిటీ, ఆగస్టు 20 ప్రభాతవార్త

ఎడిసిసి బ్యాంకు ద్వారా ఖాతాదారులకు అందిస్తున్న సేవలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని ఎడిసిసి బ్యాంకు చైర్మన్ లిఖిత అధికారులకు సూచించారు. ఎడిసిసి ప్రధాన కార్యాలయంలో శనివారం బ్యాంకు మేనేజర్లతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎడిసిసి బ్యాంకు చైర్మన్ లిఖిత మాట్లాడుతూ.. ఖాతాదారుల సౌలభ్యం కోసమై గోల్డ్‌లోన్ సౌకర్యాన్ని మెరుగు పర్చామని, లాకర్ల సదుపాయాన్ని తక్కువ ధరకే అందిస్తున్నామని, డ్వాక్రా సంఘాలకు 20 లక్షల వరకు రుణ సదుపాయం కల్పిస్తున్నామని, వీటిని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని ఆమె సూచించారు. అదే విధంగా ఆజాదికా అమృత్ డిపాజిట్ స్కీం వివరాలను ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. కార్యక్రమంలో బ్యాంకు సీఈఓ రాంప్రసాద్‌తోపాటు పలువురు ఉన్నతాధికారులు, బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

ఉద్యోగులతో సమావేశమైన ఏడిసిసి బ్యాంకు చైర్మన్ లిఖిత

వివాహానికి ఆర్థిక సహాయం

గార్లదిన్నె, ఆగస్టు 20 ప్రభాతవార్త

మండల పరిధిలోని పాతకల్లూరు గ్రామానికి చెందిన కరుబుజ్జి కుమార్తె ఇందు వివాహానికి శింగనమల నియోజకవర్గ తెలుగు దేశం పార్టీ ద్విసభ్య కమిటీ సభ్యులు ముంటిమడుగు కేశవరెడ్డి 10 వేలు ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నియోజకవర్గంలో నిరుపే దలు ఎవరైనా ఉంటే అలాంటి వారికి ఆరోగ్య, ఆర్థిక పలు శుభకా ర్యాలకు తనను సంప్రదిస్తే అలాంటి వారికి ఆర్తిక సహాయం అందజేయడం జరుగు తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగు దేశంపార్టీ నాయకులు తదితరులుపాల్గొన్నారు.

మాట్లాడుతున్న టీడీపీ నాయకులు

ఎమ్మెల్యే చే బిల్డింగ్ ఫీచర్స్ పోస్టర్లు విడుదల

- కంప్యూటర్, మొబైల్‌లైబ్రేరీకు సహకారం అందించండి - ఆర్‌డిటి రీజనల్ డైరెక్టర్ ప్రమీళ

పోస్టర్లను విడుదల చేస్తున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి

ధర్మవరం, ఆగస్టు 20 ప్రభాతవార్త

ఉమ్మడి జిల్లాలో నెలకొ ల్పబడిన ఆర్డిటి సంస్థ వివిధ రకాలుగా సేవా కార్యక్ర మా లను ఆర్డిటి చేపడుతోం దని, అలాగే ధర్మవరంలో బాలబాలికలకు క్రికెట్ కోచింగ్ తోపా టు కంప్యూటర్ అండ్ మొబైల్ లైబ్రేరీ ఏర్పాటుకు సహా య సహకారాలు అందించాలని ఆర్డిటి రీజనల్ డైరెక్టర్‌ప్రమీళ అన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. స్థానిక ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరా మిరెడ్డిని అదే విధంగా ఆర్డిఓ తిప్పేనాయక్‌ను కలిసి ఎమ్మెల్యే చేత బిల్డింగ్ ఫీచర్స్ పోర్టర్లను విడుదల చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో క్రీడల డైరెక్టర్ సాయి, నాగప్ప, వంశీకృష్ణ, ఏటిఎల్ శ్రీనివాసులు, అంజన్నప్పలు పాల్గొన్నారు.

భక్తజన సందోహం నడుమ శ్రీ పాలపాటిదిన్నె ఆంజనేయస్వామి

-నాలుగో శనివారం సందర్భంగా భక్తులతో కిటకిటలాడిన ఆలయం

నల్లచెరువు, ఆగష్టు 20, ప్రభాతవార్త:

మండల పరిధిలోని శ్రీపాలపాటిదిన్నె ఆంజనేయస్వామి దేవస్థానం నందు శ్రావణమాసం 4వ శనివారం సందర్భంగా ఆలయ అధికారులు మోహన్‌రెడ్డి, చైర్మెన్ ఆనంద్‌రెడ్డి, ఆలయ అర్చకులు, ఆలయ కమిటీ సభ్యులు శ్రీ పాలపాటిదిన్నె ఆంజనేయస్వామి ఉత్సవాలలో భాగంగా స్వామివారికి ప్రత్యేక అలంకరణలు ఏర్పాట్లు చేశారు. ఆలయ అర్చకులు ఉదయం 5 గంటలకు అభిషేకాలు ప్రారంభించారు. పాలాభిషేకం, కుంకుమ, గంధం, తమలపాకులతో ఆకు పూజలు, ప్రత్యేక పుష్పాలతో అలంకరించి స్వామివారు భక్తులకు దర్శనమిచ్చారు. శ్రీపాలపాటిదిన్నె ఆంజనేయస్వామిని దర్శించుకోవాడానికి చుట్టు ప్రక్కల ప్రాంతాల నుండే కాకుండా వివిధ రా ష్ట్రాల నుండి ఒక్క రోజు ముందే ఆలయానికి చేరుకొని స్వామివారి ఆలయ ప్రాంగణంలో బస చేసి ఉదయం 6 గంటలకు కళ్యాణకట్ట వద్ద భక్తులు తలనీలాలు సమర్పించుకున్నారు. దర్శనానికి వచ్చిన భక్తులు తమకు తోచిన విధంగా విరాళాలు అందజేసిన అందజేశారు. భక్తులకు తీర్థప్రసాదాలు, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆంజనేయస్వామి దర్శనానికి విచ్చేశిన భక్తులు అధిక రద్దీ కారణంగా క్యూలైన్‌లలో వేచి ఉండాల్సి వచ్చింది. ఆలయ ప్రాంగణంలో చెక్కభజనలు, కోలాటాలు, వేషధారణలు, పలు సాంస్కృతిక కార్యక్రమాలు తిరునాళ్ళులాగా, జాతర లాగా కనువిందు చేసే దుకాణాలు ఏర్పాటు చేశారు. సాయంత్రం మూడు గంటల సమయంలో స్వామిరి పంచలోహ విగ్రహాన్ని భజన బృందం, సేవా సమితి వారిచే ఆలయ ప్రాంగణంలో ప్రాకారోత్సవం నిర్వహించారు. దర్శనానికి వచ్చిన భక్తులకు ఎటువంటి లోటుపాట్లు కలగకుండా ఆలయ కమిటీ సభ్యులు తగు జాగ్రత్తలు తీసుకున్నారు. భక్తులకు ఇబ్బంది కలగకుండా ఏపిఎస్ ఆర్‌టిసి వారు ప్రత్యే క బస్సులను ఏర్పాటు చేయడం జరిగింది. ఆంజనేయసా స్వామివారి ఆలయ ప్రాంగణంలో ఎటువంటి అవాంఛిత కార్యక్రమాలు జరగకుండా, వాహనాల రాకపోకలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా స్థానిక ఎస్సై వరలక్ష్మి తన సిబ్బందితో ప్రత్యేక ఏర్పాటు చేయడం జరిగింది.